నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 19 ఏప్రిల్ 2023

గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి



నవతెలంగాణ వెల్దుర్తి

గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మంగళవారం కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... శరీల గ్రామానికి చెందిన పొన్నం పోతా గౌడ్(48) సోమవారం సాయంత్రం ఈత వనములోనికి వెళ్లి గీత గీసి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో కుడి చెరువులో కాళ్లు చేతులు కడుక్కోవడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మృతుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతకారు. స్థానిక కుడి చెరువులో శవమై కనిపించాడు. భార్య స్వరూప ఫిర్యాదు మేరకు ఎస్సై మధుసూదన్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలి



నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామ సమీపంలోని ధర్మారం భూముల్లో కబ్జాలో ఉన్న రైతులకు పట్టా సర్టిఫికెట్లు ఇప్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేక్ అన్నారు. మంగళవారం 200 మంది రైతులతో నర్సాపూర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాల్లేక్ మాట్లాడుతూ ధర్మారం భూములను కొంతమంది తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. 20 సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్న నిరుపేద రైతులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ కబ్జాలో ఉన్న రైతులకు పట్టా సర్టిఫికెట్లు ఇప్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రెండు వందల మంది రైతులు పాల్గొన్నారు.

కొందరికే పోడు హక్కు



- మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో 7,918 దరఖాస్తులు
- పట్టాలిచ్చేందుకు ఎంపికైంది 1,580 మంది రైతులే
- మెదక్‌లో 450 మంది, సంగారెడ్డిలో 1,180 మంది ఎంపిక
- ఆధారాల్లేవనే సాకుతో గుర్తించని కమిటీలు
- రీ సర్వే చేసి న్యాయం చేయాలని రైతుల వేడుకోలు

పోడు భూములకు పట్టాలిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో సాగుదారులు సంతోషపడ్డారు. సర్వే చేసి పట్టాలిచ్చేందుకు సిద్ధం చేస్తున్నామనేసరికి భూమిపై శాశ్వత హక్కు వస్తుందనుకున్నారు. శాటిలైట్ సర్వే పేరిట సాగుదారుల్లో ఎక్కువ మందిని పక్కన పెట్టారు. వేలాది మంది దరఖాస్తు చేసుకుంటే వందల మందినే అర్హులుగా గుర్తించేసరికి పోడు సాగుదారుల్లో ఆందోళన మొదలైంది. రీ సర్వే చేసి తమకు న్యాయం చేయాలని సాగుదారులు కోరుతున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మెదక్, సంగారెడ్డి జిల్లాలో అటవీ భూములున్నాయి. వీటిల్లో పోడు భూముల్ని గిరిజనులు, కొందరు పేదలైన గిరిజనేతరులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారు. రెండు మూడు తరాలుగా పోడు భూముల్ని సాగుచేసుకుంటున్న వాళ్లందరికీ బీఆర్ఎస్ ప్రభుత్వం హక్కులు కల్పిస్తామని ప్రకటించింది. అర్హులైన సాగుదురందరికీ పట్టాలిచ్చి శాశ్వతంగా హక్కుదారుల్ని చేస్తామని చెప్పి కమిటీలేసింది. ఆ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వేలు చేసింది. అధికారులు గుర్తించిన అర్హుల జాబితాలో ఎక్కువ మందికి అవకాశం లభించకపోవడంతో సాగుదారులు ఆందోళనకు గురవుతున్నారు. గతేడాది నవంబర్ 18 వరకు ఫారెస్ట్ రైట్స్ కమిటీలు గ్రామ స్థాయిలో సాగుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించి క్షేత్ర స్థాయిలో అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు సర్వేలు జరిపారు.

1580 మంది పోడుదారులకు ఒకే

మెదక్, సంగారెడ్డి రెండు జిల్లాల్లో కలిపి 1580 మంది పోడు రైతులకు పట్టాలిచ్చేందుకు అధికారులు గుర్తించారు. రెండు జిల్లాల నుంచి 6338 మంది రైతులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాల వారిగా చూస్తే... మెదక్ జిల్లాలో 17 మండలాల్లోని 469 గ్రామాల్లో పోడు భూముల్ని సాగు చేసుకుంటున్నారు. గిరిజనులు, అటవీ ప్రాంతాల్లో వలసెల్లి స్థిరపడిన రైతులు కలిపి తాము సాగు చేసుకుంటున్న 9 వేల ఎకరాల ఎకరాలకు పక్కు పత్రాలివ్వాలని కోరుతూ 4015 మంది గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్నారు. వీటిని పరిశీంచిన అధికారులు 3266 మంది పోడుదారులు 8887 ఎకరాల్ని సాగులో ఉన్నట్లు గుర్తించారు. అయితే మూడు తరాల పాటుగా అటవీ భూముల్ని సాగు చేసుకుంటున్నట్లుగా ఆధార పత్రాలు లేవనే పేరుతో కేవలం 450 మంది రైతులే అర్హులని గుర్తించి పట్టాలిచ్చేందుకు ఎంపిక చేశారు. అదే విధంగా సంగారెడ్డి జిల్లాలో 11 మండలాల్లోని 51 గ్రామాల్లో పోడుదారులున్నారు. 3903 రైతులు 8648 ఎకరాల్ని సాగు చేసుకుంటున్నట్లు దరఖాస్తు చేసుకున్నారు. జిన్నారంలో 172, కల్హేరులో 1307, జహీరాబా ద్‌లో 462, హత్నూరలో 378, చౌటకూరు 36, ఝరాసంఘం 73, సిర్గాపూర్‌లో 48, కోహీర్‌లో 889, మగుడంపల్లిలో 899, వట్‌పల్లిలో 300 చొప్పున దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని వివిద దశల్లో పరిశీలించిన కమిటీలు జిల్లా వ్యాప్తంగా 1180 మంది 1771 ఎకరాల్ని సాగు చేసుకుంటున్నట్లు గుర్తించి పట్టాలిచ్చేందుకు ఎంపిక చేశారు.

6338 దరఖాస్తులు పెండింగ్

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కలిపి 7918 మంది గిరిజన, గిరిజనేతర రైతులు పోడు భూములకు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో కేవలం 1580 మందికి మాత్రమే పట్టాలిచ్చేందుకు ఎంపిక చేశారు. మిగిలిన 6338 మంది దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుదారులందరికీ పట్టాలిస్తామని చెప్పింది. పట్టాలిచ్చేందుకు గ్రామ, డివిజన్, జిల్లా స్థాయిలో ఫారెస్ట్ రైట్స్ కమిటీలు వేసింది. ఆ కమిటీల్లో గ్రామ స్థాయిలో సాగుదారులను గుర్తించినప్పటికీ డివిజన్ స్థాయి కమిటీల్లో ఆధారాల్లేవనే నెపంతో చాలా మందిని పక్కన పెట్టారు. మూడు తరాలుగా పోడు భూముల్ని సాగు చేసుకుంటున్నట్లుగా పత్రాలు చూపాల్సి ఉంటుంది. ప్రస్తుతం సాగు చేసుకుంటున్న పోడు భూములు ఎలా తమ స్వాధీనంలోకి వచ్చాయనే విషయాలకు సంబంధించి తండ్రి, తాతలకు సంబంధించిన వివరాలు, ఆధారాలు చూపే విషయంలో చాలా మంది వద్ద పత్రాల్లేకపోవడం వల్ల ఎంపికకాలేదు. జిల్లా కలెక్టర్ స్థాయిలో ఉన్న కమిటీ మాత్రం మరో సారి క్షేత్ర స్థాయిలో సర్వే చేయాలని సూచించింది. మెదక్ జిల్లాలో చాలా తక్కువ మందినే అర్హులుగా గుర్తించినందున కొత్తగా వచ్చిన కలెక్టర్ రాజర్షి షా సమీక్షించి మరో సారి దరఖాస్తుల్ని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని ఆదేశించారు. శాటిలైట్ సర్వే ఆధారంగా సాగుదారుల్ని గుర్తించడం వల్ల చాలా మంది అర్హులు కాకుండా పోయారనే చర్చ ఉంది.

రీ సర్వే చేసి పోడుదారులకు న్యాయం చేయాలి



పోడు భూములు సాగు చేసుకుంటున్న అర్హులందరికీ పట్టాలివ్వాలి. మొదటి విడత చాలా తక్కువ మందినే ఎంపిక చేశారు. ప్రభుత్వం పోడుదారులందరికీ పట్టాలిస్తామని చెప్పింది. క్షేత్రస్థాయిలో వివిధ పత్రాల్లేవనే పేరుతో రైతుల్ని గుర్తించడంలేదు. మెదక్ కలెక్టర్, జిల్లా స్థాయి కమిటీ జోక్యం చేసుకుని రీ సర్వే చేయాలి. సాగుదారులు భూముల్లేని పేదలైనందున అందరికీ పట్టాలివ్వాలి. గిరిజన, దళిత రైతులున్నందున న్యాయం చేయాలి.

- ఎ.మల్లేశం, సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి

20 ఏండ్లుగా సాగు చేస్తున్నం



20 ఏండ్లుగా పోడు భూముల్ని సాగు చేస్తున్నం. దట్టమైన అడవీ ప్రాంతాన్ని చదును చేసి పంటలేస్తున్నం. మేము సాగు చేసుకుంటున్న భూమికి హక్కు పత్రాలివ్వాలి. హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసినం. మొదట్లో సర్వే చేసి మేము సాగు చేస్తున్నట్లు రాసుకుండ్రు.

- రమావత్ నామ, గిరిజన రైతు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

జీహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులకు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు డివిజన్ పరిధిలో ఇప్పటికే ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. రోడ్లతో పాటు యూజీడీలు, మిషన్ భగీరథ, పరిశుభ్రత పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

జర్నలిస్టు యాదగిరి తండ్రి ఎల్లయ్య, మరో రిపోర్టర్ పరశురాములు మాతృమూర్తి లక్ష్మి ఇటీవలే మృతి చెందారు. మంగళవారం వీరి కుటుంబాలను దుబ్బాక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజమల్లు, జర్నలిస్టులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు అధైర్య పడొద్దని, తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజమల్లు, జర్నలిస్టులు భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, స్వామి, శివ,కరుణాకర్ ఉన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత



నవతెలంగాణ ఐడిఏ బొల్లారం

ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను హుడా అధికారులు కూల్చి వేశారు. మంగళవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో హుడా సైట్ ఇంచార్జి శివ జనార్ధన్ ఆధ్వర్యంలో భారీగా పోలీసులను మోహరించి కూల్చి వేశారు. కొత్తగా నిర్మించినవి కాకుండా పాత ఇంటి ని కూల్చివేతలపై జనాగ్రహం వ్యక్తం చేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని చాలా ప్రభుత్వ భూముల్లో రాత్రికి రాత్రి అక్రమ కట్టడాలు కట్టుచున్న అటువైపుకన్నెత్తి అధికారులు కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించి ఇంటి పన్నులు కడుతున్న ఇళ్లను కూల్చవేయటం ఎంతవరకు సమంజసమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 284 సర్వే నెంబర్ శ్రీరాం నగర్లో ఇటీవల కట్టిన అక్రమ కట్టడాలను హుడా అధికారులు కూల్చివేతలు ఎందుకు చర్యలు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న అక్రమార్కులు ఇళ్లపై కూల్చివేతలు జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

మానవ సంబంధాలు మంటగలిసిన వేళ

- ఐదు నెలల బాలుడి మృతదేహం లభ్యం
- క్షణికావేశమా.. తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నమా!
- పోతంశెట్టిపల్లి ఎంఎన్ కెనాల్‌లో ఘటన
- బాలుని మృతిపై ఆరా తీస్తున్న పోలీసులు



నవతెలంగాణ- కొల్చారం

నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి చేసిన పాపమో.. లేక క్షణికావేశంలో చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నమో తెలియదు. అంతరించిపోతున్న మానవ విలువలకు, మానవ సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తున్న సంఘటన మంగళవారం ఉదయం మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తా జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఎంఎన్ కెనాల్‌లో వెలుగు చూసింది. మెదక్ రూరల్ సీఐ విజయ్, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలోని ఎంఎన్ కెనాల్‌లో సుమారు ఐదు నెలల వయసున్న బాలుడి మృతదేహం మంగళవారం ఉదయం లభించింది. బాలుని ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవు. మెడకు బట్టను చుట్టి ఉరివేసి చంపారు. బట్టను నీటి ప్రవాహంలో మృతదేహం కొట్టుకపోకుండా ఉండేలా కాలువలో చెట్టుకు కట్టారు. చనిపోయిన మృతదేహాన్ని కాలువలో పడేశారా.. లేక బతికున్న బాలున్నే కర్కశంగా ఉరివేసి చంపి కాలువలో వేశారా.. తెలియదు. ఈ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఈ ఘటన గ్రామస్థులను, హైదరాబాద్ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులను కంటతడి పెట్టిస్తోంది. బాలుడి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని మెదక్ రూరల్ సీఐ విజయ్, కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

రాష్ట్రానికే దిక్సూచి మన ఊరు మనబడి పనులు

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవ తెలంగాణ కొండపాక

మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టే పనులు రాష్ట్రానికి దిక్సూచిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు సూచించారు సిద్దిపేట నియోజకవర్గంలో జరుగుతున్న మన ఊరు మన బడి పథకం పనులు పకడ్బందీగా ఉండాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకం కింద పనులు కేటాయించిన మండలాల వారీగా ఎంఈవో, ఎంపిడిఓ, ఎపిఓ, ఇంజనీరింగ్ విభాగం ఏఈ, డిఈ లు మరియు సర్పంచ్, నిర్మాణ ఏజెన్సీలతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాలవారిగా పాఠశాలల జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిసిటీ, మెజర్ మైనర్ పనులు, తాగునీటి వసతి దాదాపు పూర్తి కావచ్చాయన్నారు. ఈజీఎస్ కింద చేపట్టే పనులు మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ త్వరగా పూర్తి చేసి కలరింగ్ వేయడానికి సమోదు చేసుకోవాలన్నారు. ప్రహరీ, అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్ పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో సేవింగ్స్ వస్తే సుందరీకరణ పనులు మెట్లకు గ్రానైట్, స్టేజి ఏర్పాటు, గ్రీన్ కార్పెట్, బెల్ మౌత్ గేట్ పైన ఆర్చ్ పనులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేయాలి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో అదనపు టీఎంసీ పనుల భూసేకరణ పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు మన కళ్ల ముందే ప్రత్యక్షంగా చుస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టును మరింత అభివృద్ధి పరచడానికి మిడ్‌మానేరు నుండి కొండపోచమ్మ రిజర్వాయర్ వరకూ డిపిఆర్‌లో పేర్కొన్న విధంగా అదనపు టిఎంసి పనుల చేయడానికి భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతగిరి రిజర్వాయర్, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి ప్రాజెక్టులను తక్కువ సమయంలో నింపి ప్రజలకు కావాల్సిన సాగు, తాగు నీటిని అందించేందుకు అదనపు టిఎంసి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో భూసేకరణకు సంబంధించిన పనులను అత్యంత పారదర్శకతతో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా నష్టపరిహారం అందించాలన్నారు. భూసేకరణను స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తిసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ అనంతరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ బస్వరాజ్, ఈఈ సాయిబాబ, ఎఈఈ కాజపాషా, డిఈ, ఎఈ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఐకేపీ వీవోఏల దీక్ష









నవతెలంగాణ జహీరాబాద్

వీఓఏలపై ప్రభుత్వం మొండి వైఖరి సరైంది కాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. మంగళవారం ఐకేపీ వీఓఏలు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు. తక్షణమే వీవోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరి సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, వివో ఎలాయూనియన్ నాయకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- న్యాల్‌కల్ : మండల కేంద్రంలో మంగళవారం రెండోరోజు వీఓఏల సమ్మె కొనసాగింది. ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కారించాలన్నారు. వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. వీఓఏలను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. వీఓఏల అధ్యక్షురాలు నాగరాణి, నాగేందర్, శివకుమార్, శర్దప్ప, లావణ్య, మహిళ సంఘాలు వీఓఏలకు మద్దతు తెలిపారు.

నవ తెలంగాణ-హత్నూర: మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏ దీక్ష మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు మహిపాల్ మాట్లాడుతూ ఐకేపీలో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో కిష్టయ్య, కృష్ణ, రవీందర్, రాజు, మాలేషం, అనిత, ప్రవీణ్, ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్‌డెస్క్: వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వట్‌పల్లిలో ఆందోళన చేశారు. వీవోఏల సంఘం అధ్యక్షురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద రెండోరోజూ నిరవధిక సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో స్వరూప. రాజేశ్వరి. రుక్మిణి. గంగా బాయ్. శశికళ. లక్ష్మి. సావిత్రి. స్వప్న. సక్కుబాయి. శంకరయ్య. సంజీవులు. కృష్ణ. జానీ ఖాన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోలుకు చర్యలు

- రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ కార్యక్రమం
- డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసంగి- 2023 ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. గన్నీ బ్యాగులు, తేమశాతం కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, అన్ని రిజిస్టర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తేమశాతం సరిచూసుకుని టోకెన్లు ఇవ్వాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి రసీదులను రైతులకు ఇవ్వాలన్నారు. రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. అకాల వర్షాల దృష్ట్యా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు సమన్వయ సహకారాలతో సజావుగా ధాన్యం సేకరణ చేయాలని కోరారు.ఇట్టి సమావేశానికి డీసీఎంఎస్ బిజినెస్ మేనేజరు ఆంజనేయులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ పారదర్శకంగా ఉండాలి

- కలెక్టర్ రాజర్ష షా

నవతెలంగాణ మెదక్ రూరల్

జిల్లాలో రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరిగేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. మండల అధికారులు సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, రమేష్‌లు, అధికారులతో కలిసి నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, కడపతో పాటు కర్ణాటక లోని రెండు జిల్లాలలో గొర్రెలు కొనుగోలు చేసి లబ్దిదారులకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలొచ్చాయని అన్నారు. లబ్దిదారులకు అవగాహన విషయమై తహసీల్దార్లు, ఎంపిడిఓ, ఎంపిఓ, పశు సంవర్ధక అధికారులు, బ్యాంకు మేనేజర్లు, గొర్రెకాపరుల సంఘాలు, జెడ్పిటిసి, ఎంపీపీలు తదితరులతో బుధవారం సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేకాధికారులకు సూచించారు. తమ వద్ద గ్రామ వారీగా లబ్దిదారుల జాబితాతో పాటు, వాటాధనం చెల్లించని లబ్దిదారుల జాబితాలు సిద్ధంగా ఉంచుకొని చెక్ లిస్ట్ ప్రకారం అవగాహన కార్యక్రమాల ఏర్పాటుపై సిద్ధంగా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం లేని లబ్దిదారులకు వెంటనే జారీ చేసేలా మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. లబ్దిదారులకు ఓరియెంటేషన్ కార్యక్రమంపై మండల వారీగా షెడ్యూల్ ఇస్తామన్నారు. కార్యదర్శులు, సర్పంచుల ద్వారా గ్రామాలలో టామ్ టామ్ వేయడంతో పాటు ప్రతి లబ్దిదారునికి ఫోన్ ద్వారా సమాచారమందించాలన్నారు. ఆ రోజు గ్రామ వారీగా కౌంటర్ లు ఏర్పాటు చేసి లబ్దిదారుల నుండి ఆధార్, కుల ధ్రువీకరణ, బ్యాంకు పాస్ బుక్, నామిని వివరాలు సేకరించి పరిశీలించి ఈ-లాబ్ లో పొందుపరచాలన్నారు. లబ్ధిదారుడు తన వాటాగా చెల్లించాల్సిన రూ.43,750లకు గాను తమ బ్యాంకు ఖాతాలో వెంటనే 50 వేలు డిపాజిట్ చేయాలన్నారు. అవగాహన కార్యక్రమం రోజు బ్యాంకు వారి సహకారంతో ఆర్.టి.జి.ఎస్.పద్ధతిలో వర్చువల్ ఐ.డి. ద్వారా జిల్లా కలెక్టర్ ఖాతాకు బదిలీ చేయాలని సూచించారు. పాతబాకీల కింద లబ్దిదారుడు కట్టిన 50 వేల రూపాయలను సర్దుబాటు చేసుకోకుండా, ఇతర ఖర్చులకు తగ్గించకుండా, ఎలాంటి నిబంధనలు పెట్టకుండా బ్రాంచి మేనేజర్లకు ఆదేశాలివ్వాలని, లేకుంటే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. లబ్దిదారుడు తమ వాటా దనం చెల్లించిన అనంతరం వారిని వెంట తీసుకెళ్లి నాణ్యమైన 20 గొర్రెలు, ఒక పొట్టేలు కొనుగోలు చేస్తామని అన్నారు. మండల ప్రత్యేకాధికారులు, పశు సంవర్ధక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ లక్ష్యం అన్ని వర్గాల అభివృద్ధి




- మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవ తెలంగాణ - దౌల్తాబాద్

సీఎం కేసీఆర్ లక్ష్యం అన్ని వర్గాల అభివృద్ధి అని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. మండలంలోని మల్లేశంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మధర గ్రామమైన శౌరిపూర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, కోనపూర్‌లో గ్రామపంచాయతీ భవనానికి రూ.ఐదు లక్షలు, బీసీ భవనానికి రూ.ఐదు లక్షలు, షేర్‌పల్లి బందారం గ్రామ పంచాయతీ పరిధిలోని మదిరే గ్రామమైన నర్సంపేటలో నిర్మాణమైన బీసీ భవనాన్ని ప్రారంభించారు. ముబారస్‌పూర్ గొల్ల, కురుమ సంఘాల భవనానికి రూ.14 లక్షలు, మల్లేశంపల్లి గ్రామాలలో రూ.13 లక్షలు ముదిరాజ్ సంఘం, బి సి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు, గ్రామపంచాయతీ భవన మరమ్మత్తు పనులకు, సిసి రోడ్లకు, డ్రైనేజీలకు కురుమ భవన్, పీర్ల మసీద్ శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాధరి సంధ్య ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సయ్యద్ రహీముద్దీన్, వైస్ ఎంపీపీ అల్లిశేఖర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు స్టీవెన్ రెడ్డి,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్,మండల కో ఆప్షన్ హైమద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, కోనపూర్ సర్పంచ్ పంచమి స్వామి, శేరిపల్లి బందరం సర్పంచ్ వంచ స్వప్న జనార్ధన్ రెడ్డి, ముబారస్ పూర్ సర్పంచ్ యాదగిరి, మల్లేశం పల్లి సర్పంచ్ దార సత్యనారాయణ,పలు గ్రామాల ఎంపిటిసిలు, బోట్కా తిరుపతి, జోడు నవీన్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ బుడ్డ రమేష్, బిఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్,మోహన్ రావు,మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, పాల రవీందర్ గౌడ్, సిహెచ్ స్వామి,ఎ ఏం సి డైరెక్టర్ నాగరాజు,పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కనకయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
బుధవారం 19 ఏప్రిల్ 2023



సాంబార్ సాత్విక్‌కు సిల్వర్ మెడల్



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన సాంబార్ సాత్విక్‌కు ఢిల్లీలో జరిగిన అండర్ 12 అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో సిల్వర్ మెడల్ లభించింది. బీరంగుడ రెయిన్ బో ఇంటర్నేషనల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాత్విక్ ఢిల్లీలో జరిగిన నైన్త్ స్టూడెంట్స్ ఒలంపిక్ నేషనల్ గేమ్స్ 2022-23 లో పాల్గొన్నారు. ఏప్రిల్ 12 నుండి 16 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సాత్విక్ అండర్ 12 అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని సిల్వర్ మెడల్ దక్కించు కున్నారు. జాతీయస్థాయిలో జరిగిన ఈ మెగా ఒలంపిక్ క్రీడలలో సాత్విక్ ప్రతిభ చూపడంపై తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఈ ప్రాంత వాసులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. సాత్విక్ మరిన్ని విజయాలు సాధించి క్రీడలలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కంది మండలంలోని దాదాపు 16 గ్రామాలకు చెందిన 68 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎస్ఎస్ గార్డెన్‌లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైరెన్ చింత ప్రభాకర్ అందజేశారు. పేదల శ్రేయస్సు కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రైతులకోసం 24గంటల విద్యుత్, సాగునీరు , పేద ఆడపడుచులకు కేసీఆర్ కిట్టు తదితర వాటిని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ లక్ష్మి, ఆర్ ఐలు సంతోష్ కుమార్,మల్లికార్జున్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నరహరి రెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి , ఎంపీపీ సరళ, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చి రెడ్డి, కృష్ణగౌడ్ నందా కిషోర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాజిరెడ్డి



నవతెలంగాణ-హత్నూర

రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన హత్నూరలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లిం మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.30 రోజుల పాటు ముస్లిం సోదరులు కఠినమైన ఉపావాస దీక్ష నిష్ఠతో పాటించి రంజాన్ పండుగను జరుపుకు ంటారన్నారు. రాబోయే రంజాన్ పవిత్ర పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ మైనారిటీ సెల్ కార్యదర్శి ఎంఏ హకీమ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ ఆలి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అల్తాఫ్, మహిపాల్‌రెడ్డి, లక్ష్మినారాయణ, పెంటయ్య, వరిగుంతం కృష్ణ, హరీష్ వర్ధన్, సాయి కూమార్, సజిద్, ఖదీర్, ఆర్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు మంగళవారం గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉదయ భాస్కర్ రెడ్డితో పాటు కె.వి.ఆర్ హై స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణ రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరస్పాండెంట్ సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల యొక్క నైపుణ్యతను శ్రీ వాగ్దేవి హై స్కూల్ వెలికితీయడంలో ఎల్లవేళలా ముందుంటుందని.. అది వాగ్దేవి హై స్కూల్ తల్లిదండ్రుల గొప్పతనంగా భావిం చాలన్నారు. అదేవిధంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఒక్కొక్కరుగా వారి యొక్క సెల్ఫ్ ఇంట్రడక్షన్ ,గ్రామర్ పార్ట్ ,పోయెమ్స్ రైమ్స్, సబ్జెక్ట్ లోని విషయాలను చాలా చక్కగా చెప్పడం జరిగింది. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేస్తూ వారికి ప్రశంసా పత్రాలు అందజశారు. ఈ కార్యక్రవ ంలో పాఠశాల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శతచండీయాగాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఝరాసంగం

శతచండీ యాగాన్ని విజయవంతం చేయాలని కేతకి ఆలయ చైర్మెన్ నీలా వెంకటేశం గుప్తా, ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ పేర్కొన్నారు. మంగ ళవారం ఆలయ చైర్మన్ చాంబర్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆలయ ప్రాంగణంలో లోకకళ్యాణార్థం ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగేష్,మల్లికార్జున్ పాటిల్,లక్ష్మణ, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని అమీన్పూర్ తహసిల్దార్ దశరథ్ హెచ్చరించారు. అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వేనెంబర్ 1056లోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను మంగళవారం కూల్చివేశారు. సదరు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సమాచారం తెలుసుకుని తహసిల్దార్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. నిర్మాణాలను అక్కడికక్కడే కూల్చివేశాం. భవిష్యత్తులోనూ అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించబోమని.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

మున్సిపల్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్

నేడు ప్రపంచంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న వ్యాధి గుండెనొప్పి అని మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది ఆశా, మెప్మా వర్కర్లకు వైద్యులు నజీబ్ నజీర్లతో కలసి మున్సిపల్ కమిషనర్ సీపీఆర్ గురించి అవగాహన కల్పించారు. అకస్మాత్తుగా కిందపడిపోయి శ్వాస ఆగిపోయిన వారికి సీపీఆర్ ఎఆ చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లతోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


24 గంటల నుంచి మురుగునీటిలోనే..



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి పక్కనగల లిక్కర్ కోర్టు బార్ అండ్ రెస్టారెంట్ పక్కన గల మురికికాలువలో మతిస్థిమితం లేని ఓ వ్యక్తి సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి మంగళవారం సాయంత్రం వరకు ఆ మురికినీళ్లలోనే ఉండిపోయాడు. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందజేశారు. చివరకు పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో కలిసి అతికష్టం మీద ఆ వ్యక్తిని మురికి కాలువ నుంచి బయటికి తీశారు. అనంతరం నూతన వస్త్రాలను ధరింపచేసి అక్కడినుండి పంపించారు. కాగా మతిస్థి తిమితం లేకపోవడంతో మురుగునీళ్లలో స్నానం చేస్తూ ఉన్నాడని పోలీసులు తెలిపారు.

బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి




రూ.1,50,000 విరాళం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామంలో శుక్రవారం నుండి నిర్వహించబోయే బీరప్ప కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవానికి రూ.1,50,000 విరాళాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు ఎంపీపీ రవీందర్ గౌడ్,ఎంపీటీసీలు గోవర్ధన్ గౌడ్, మాజీ మండల ప్రెసిడెంట్ మద్ది వీరారెడ్డి, పెంట రెడ్డి, శంకర్ యాదవ్, కిష్టాగౌడ్, మల్లేష్ యాదవ్, వెంకటేష్, వీరేష్, రాజు, శివ, ప్రశాంత్, లక్ష్మణ్, నరసింహ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దాహార్తాన్ని తీర్చడానికే చలివేంద్రం



నవతెలంగాణ-న్యాల్‌కల్

రామ్‌తీర్థం రోడ్డుపై గుండా వెళ్లే ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చడానికి సందీప్ అనే యువకుడు తన సొంత ఖర్చుతో చలివేంద్ర ఏర్పాటు చేయడం అభినందనీయని హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ అన్నారు. ఆ చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఎస్సై ప్రారంభించారు. ముందుగా హద్నూర్ ఎస్సై, రిపోర్టర్, పంచాయతీ కార్యదర్శిలను శాలువా పూలమాలతో సన్మానించారు. ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎస్సై అన్నారు. కల్ బేమల్ సర్పంచ్ మహిపాల్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ ప్రతాప్ రెడ్డి, రిపోర్టర్ సిద్దు, గ్రామస్తులు అనిల్, దత్తు, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులున్నారు.

మొబైల్ పోయిందా..
ఇలా చేయండి

:: సీఈఐఆర్ ఎలా పనిచేస్తుంది ::

కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్‌ను ప్రవేశపెట్టారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు మొదటగా సిమ్ కార్డ్ బ్లాక్ చేసుకుని.. తదుపరి న్యూ సిమ్ తీసుకొని, మీ సేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ చేసుకోవాలి. అనంతరం www.ceir.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి, అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేసి, పోయిన ఫోన్ లోని నంబర్ ఓటిపి కోసం, ఐఎంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు మరియు మీ సేవ అప్లికేషన్ నెంబర్, సర్టిఫికేట్ అప్లోడ్ చేసి, మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీసు స్టేషన్ వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ-మెయిల్ ఐడి ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత తమ పరిధిలోని పోలీసు స్టేషన్లో సమాచారం అందించాలి. రెక్వెస్ట్ ఫర్ బ్లాక్ మొబైల్ చేసిన తరువాత ఎక్కడ కూడా ఆ మొబైల్ పని చేయదు, ఆ ఫోన్‌లో మరొక సిమ్ వేయగానే సంబంధిత పోలీస్ స్టేషన్ కు అలర్ట్ మెసేజ్ వెళుతుంది. చరవాణి దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అన్ బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది.



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో రైటర్లగా, రిసిప్షనిస్ట్‌లుగా మరియు సైబర్ వారియర్స్‌గా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మంగళవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే కొత్త అప్లికేషన్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ మాట్లాడుతూ.. సిఈఐఆర్ గురించి వివరిస్తూ.. ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు ట్రేస్ చేయడానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరంగా మారిందన్నారు. ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నా మొబైల్ ఫోన్ పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న, ఖరీదైన చరవాణి పోగొట్టుకున్న లేదా చోరికి గురైనట్లైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడం కష్టం. పోయిన ఫోన్‌లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుందని అయితే కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందన్నారు.

సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అప్లికేషన్‌లో సమాచారం నమోదు చేస్తే పోయిన మొబైల్ ఫోన్ త్వరగా దొరకడానికి అవకాశం ఉంటుందని ఎస్పీ అన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్‌లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఇఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని, తద్వారా అట్టి ఫోన్ యొక్క స్టేటస్ తెలుసుకోవచ్చు అన్నారు. సి ఈ ఐ ఆర్, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బి డీఎస్పీ బాలాజీ, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ లాలూ నాయక్, ఐటీ కోర్ టీం రాజేష్, సజీవ్, రాజలింగం గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంగంపేట ఇఫ్తార్‌లో కేఎస్‌జీ



నవతెలంగాణ-జిన్నారం

రంజాన్ మాసం సందర్భంగా జిన్నారం మండలం మంగంపేట గ్రామంలోని జామా మసీదులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ జయప్రకాష్ ముస్లిం సోదరులకు మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల కార్యక్రమం ప్రత్యేకమైనదిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ,నర్సింగ్ రావు, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మాజీ మండల్ ప్రెసిడెంట్స్ శ్రీకాంత్ రెడ్డి, వీరారెడ్డి, దిలీప్, ఖలీమ్, కాంగ్రెస్ నాయకులు, కోట శ్రీనివాస్ గౌడ్ యువసేన యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-రామచంద్రాపురం

ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని.. ఈ పథకాల అమల్లో ఎక్కడ అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. రామచంద్రాపురం మండల పరిధిలోని 52 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 52 లక్షల రూపాయల విలువైన చెక్కు లను మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, తహసిల్దార్ జయరాములు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, పృథ్వీరాజ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





రంజాన్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

రంజాన్ పర్వదినాన్ని ప్రతి ముస్లిం ఆనందంగా నిర్వహించుకోవాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలోని మసీదులలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ముస్లింలకు ఎమ్మెల్యే జీఎంఆర్ రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, టిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, డివిజన్ అధ్యక్షులు పృథ్వీ రాజ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపార రంగంలో విజయం సాధించాలి

- ప్రముఖ సినీ నటి కీర్తి సురేష్
- సంయుక్త మాడ్యులర్ ఇండస్ట్రి ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మహిళలు వ్యాపార రంగంలో విజయం సాధించాలని ప్రముఖ సినీ నటి కీర్తి సురేష్ అన్నారు. బొల్లారం పారిశ్రామిక వాడలో నూతనంగా ఏర్పాటు చేసిన సంయుక్త మాడ్యులర్ ఇండస్ట్రి ప్రైవేట్ లిమిటెడ్‌ని ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీర్తి సురేష్ మాట్లాడుతూ.. తన సినిమాలు చూసి.. తనను ఆదర్శంగా తీసుకుని సంయుక్త ఒక మాడ్యులర్ కిచెన్ ఇండస్ట్రీ స్థాపించి తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిన్న వయస్సులోనే ఇండస్ట్రీ స్థాపించడం అభినందనీయమన్నారు. సంయుక్త మాడ్యులర్ ఇండస్ట్రి యజమాని సంయుక్త మాట్లాడుతూ.. తాను కీర్తి సురేష్ అభిమానిని, త్వరలో మరో యూనిట్ కూడా కీర్తి సురేష్ మేడం చేతుల మీదుగా ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువనేత ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాగాల లక్ష్మి నాయుడు, దుర్గాదేవి పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

అన్ని మతాల పండుగలకు ప్రాధాన్యత



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

తెలంగాణలో అన్ని మతాల పండుగలకు సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యతనిస్తూ.. పండుగ పూట పేదలకు నూతన వస్త్రాలను అందజేస్తున్నారని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. అందులో భాగంగా వట్‌పల్లి మండల కేంద్రంలోని ఆర్ఎస్ ఫంక్షన్ హాలులో రంజాన్ సందర్భంగా ముస్లింలకు దుస్తులను అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ఎలాంటి అవినీ తికి ఆస్కారం లేకుండా గడపగడపకు సీఎం కేసీఆర్ పథకాలు అందుతున్నాయన్నారు. ఆడపిల్లల పెండ్లిళ్లు భారం కావొద్దనే ఉద్దేశంతో తీసుకువచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదకుటుం బాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అయితే వట్‌పల్లి మండలానికి వందకు పైగా చెక్కు లు రాగా.. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాప్రతినిధులు 20కుపైగా చెక్కులు బోన్స్ అయ్యాయి. దీంతో కేవలం 74 చెక్కులను మాత్రమే పంపిణీ చేశా రు. మండలానికి మూడు నెలల క్రితమే చెక్కులు చేరుకు న్నప్పటికీ.. పంపిణీలో నిర్లక్ష్యం చేయడంతో బౌన్స్ అయ్యాయని పలువురు ఆరోపించారు. రేగోడు మండలానికి 19, అల్లాదుర్గం మండలానికి ఐదు చెక్కులు అందజేశారు. మూడు మండలాలలోని లబ్ధి దారులు ఉదయం 10 గంటల నుండి మూడు గం టల వరకు కార్యక్రమం పూర్తయ్య వరకు వేచి ఉం డగా భోజన ఏర్పాట్లను అధికా రులు చేపట్టకపోవ డంతో నానా అవస్థలు పడ్డారు. మం డల కేంద్రాల వద్దనో, గ్రామాల్లోనే నేరుగా చెక్కులను పంపి ణీ చేస్తే సరిపోయేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్‌లు రాధాబాయి, తుల్జారాం, లక్ష్మణ్, ఎంపీపీ పత్రి కృష్ణవేణి నరసింహులు, జెడ్పీ టీసీ పత్రి అపర్ణ శ్రీకాంత్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రజనీకాంత్, పీఏసీఎస్ చైర్మెన్ వినోద్ గౌడ్, వరం చైర్మెన్ వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బసవరాజ్, రేగోడు మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

భేల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-రామచంద్రాపురం

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రామచంద్రాపురం లోని భేల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరదరాజన్ అన్నారు.భేల్ కార్పొరేట్ కార్యాలయం ఆదేశాల మేరకు రామచంద్రాపురం యూనిట్లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కమ్యూనిటీ సెంటర్ లో నిర్వహించిన



కార్యక్రమంలో భేల్ అధికారులు ఈడి వరదరాజన్, జీఎంలు సుధీర్ బాబు, వర్కర్స్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు దృఢంగా, ధైర్యంగా ఎవరి కాళ్ళపై వాళ్లే అన్ని రంగాలలో ముందుకు సాగాలని అన్నారు. దేశాభివృద్ధికి మహిళల సాధికారికత ఎంతో అవసరమన్నారు. అనంతరం వివిధ రంగాలలో గెలుపొందిన మహిళలకు అధికారులు బహుమతులను అందజేశారు. 2023 సంవత్స రం లో రిటైర్మెంట్ అయ్యే మహిళలను ఈ సంద ర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈడీ సతీమణి శాంతివరదరాజన్, విప్స్ చైర్మన్ క్లారా టోప్పో, అధికారులు మాలతి, బిటిక, సుజనా, కంపెనీ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల్లో ఎలాంటి విభేదాలు ఉండకూడదు



నవతెలంగాణ-ఝరాసంగం

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో ఇలాంటి విభేదాలు ఉండకూడదని, ఒక కుటుంబంలా ఆత్మీయంగా కలిసిమెలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో 16 గ్రామాల గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రజిని ప్రియ సంతోష్ బాటిల్, రాజు, విజేందర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, సర్పంచులు పరమేశ్వర్ పాటిల్, చిన్న సంగయ్య, బస్వారాజ్ పాటిల్, అమర్జిత్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచయ్య స్వామి, టౌన్ అధ్యక్షులు ఎజాస్ బాబా, నాయకులు ఎస్ కే ఆఫీస్, రాజ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కిషన్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి అండగా ఉంటామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ ఫోటోగ్రాఫర్స్. వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన ప్లీనరీ సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఫోటో వంద మాటలకు సమాధానం ఇస్తుందని, ప్రతి ఫోటో వెనుక ఒక జ్ఞాపకం దాగి ఉంటుందన్నారు. ఫోటోగ్రఫీ రంగం ఆధునికత సంతరించుకుంటున్న నేపథ్యంలో గ్రామీణ ఫోటో గ్రాఫర్లు ఉనికి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నూతన సాంకేతికను అందిపుచ్చుకొని, వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామన్నారు. త్వరలోనే ఫోటోగ్రాఫర్ల సంక్షేమ భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య పరిశ్రమ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామ శివారు భూమిలో సురభి ల్యాబోరెటరిస్ కాలుష్య పరిశ్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని 11 రోజులుగా పరిశ్రమ ఎదుట రోజుకో తీరుగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా 11వ రోజైన మంగళవారం పరిశ్రమ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ ధర్నాలో ఆయా గ్రామాల మహిళలు విద్యార్థులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ.. రైతులకు వ్యతిరేకంగా నిర్మాణం చేస్తున్న సురభి ల్యాబోరెటరిస్ పరిశ్రమ యాజమాన్యం నిర్మాణ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కాలుష్య పరిశ్రమ నెలగొల్పడంతో చుట్టుపక్కల వ్యవసాయదారులు పంటలు పండించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పరిశ్రమ నిర్మాణం ఆపే వరకు నిరంతర ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావ్ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి శశికళ వాసుదేవరావు, దేవేందర్ రావు, సర్పంచ్ స్వరూప, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, నాయినేని చంద్రశేఖరరావు, గ్రామ పెద్దలు హనుమంతరావు, జగదీశ్వర్ రావు, వివిధ గ్రామాల మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల పట్ల ప్రభుత్వం చిన్నచూపు తగదు





నవతెలంగాణ-జోగిపేట


వీవోఏల పట్ల ప్రభుత్వం చిన్న చూపు తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. సమస్యల పరిష్కరం కోరుతూ వివోఏలు చేపడుతున్న సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పది లక్షల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివో ఎల్ మండల అధ్యక్షుడు మల్లయ్య, ఆంజనేయులు, నరేందర్ గౌడ్, స్వప్న, అనిత , కిష్టయ్య, వీరమని, సుప్రియ, విజయ, ధనలక్ష్మి స్వప్న, మల్లన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల వివో ఏల సమస్యలను పరిష్కరించాలని మండల సబ్ రిజిస్టర్, మెజిస్ట్రేట్ కార్యాలయం ముందు వివోఏలు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఏలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. తమకు సెరుపు నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, సాధన బీమాతో పాటు ప్రమాద బీమా లను కల్పించాలన్నారు. సమ్మెలో వివోఏ ప్రెసిడెంట్ పద్మ రాణి, సెక్రెటరీ అడివమ్మ, సంధ్యారాణి, సోఫియోద్దీన్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3

మెదక్

బుధవారం 19 ఏప్రిల్ 2023



అనాథ బాలికల కోసం పాలిటెక్నిక్‌లో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్ రూరల్

అనాథ బాలికలు, పేదరికంలో ఉన్న బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాలికలు సంరక్షణ కేంద్రంలో ఉన్న బాలికలు, మహిళా సంస్థలో ఉన్న బాలికలకు హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 4 డిప్లొమా కోర్సులలో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా మహిళా, శిశు , వికలాంగుల సంక్షేమాధికారి బ్రహ్మాజీ మంగళవారం తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులలో ఒక్కో కోర్సు నందు 60 సెట్లు కలవని ఆమె తెలిపారు. ఇందులో 70 శాతం సీట్లు పై తెలిపిన వారికీ కేటాయించబడ్డాయని, మరో 3 శాతం అంగవైకల్యం గల వారికి కేటాయించబడ్డాయని ఆమె తెలిపారు. ఇందులో ప్రవేశం పొందగోరే అభ్యర్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ, తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ, సంబంధిత హాస్టల్ లేదా హెూమ్ నుంచి బోనఫైడ్, పదవ తరగతి మెమో, టి.సి. సర్టిఫికెట్‌లతో మే 10 లోగా కలెక్టరేట్‌లోని జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు కార్యాలయ పనివేళలందు తనను సంప్రదించవలసినదిగా ఆమె సూచించారు

కుల మతాలకతీతంగా ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న తార విష్ణువర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ-చిలిపిచెడ్



రంజాన్ పవిత్ర మసాన్ని పురస్కరించుకొని చిలిపిచెడ్ మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ముస్లిం సోదరులకు మంగళవారం సాయంత్రం స్థానిక మజీద్‌లో ఇంతియాజ్ మీర్జా, ఇమ్రాన్ ఇలియాజ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తార విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తార విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో వచ్చే రంజాన్ మాసం పవిత్ర మా సంఘ భావించి పండుగలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాష్ రెడ్డి పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎంపీ

ఘన స్వాగతం పలికిన ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ



నవతెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామ సమీపంలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాకరిమెట్ల ఆలయానికి విచ్చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో సత్యనారాయణ స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి శ్రీ సీతారాములకు పూజలు నిర్వహించారు. ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రేవ రమాకాంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి తాటి కొండ రాజశేఖర్ గౌడ్, కోశాధికారి బండారి గంగాధర్, చిన్నగొట్టిముక్కుల సర్పంచ్ బాలమణి నరేందర్, ఎంపీటీసీ నువ్వుల దశరథ, ఆలయ ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ, ఆలయ సిబ్బంది నర్సింహారెడ్డి, రామకృష్ణ, పాల్గొన్నారు.

రెండవ రోజు వీవోఏల సమ్మె



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఐకేపీలో పనులు చేస్తున్న వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్‌తో మనోహరాబాద్ మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వీవోఏల సంఘం అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ తాము గత కొన్ని సంవత్సరాలుగా ఐకేపీలో ఉద్యోగులుగా పనిచేస్తున్నట్టు తెలిపారు. తాము ఐకేపీ ద్వార చేపడుతున్న కార్యక్రమాలను గుర్తించి వెంటనే తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తమకు కూడా అందరి ఉద్యోగుల లాగే రూ.20 లక్షల భీమా సౌకర్యంతో పాటు ఆరోగ్య భీమాను కల్పించాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వీవోఏల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి అనురాధ, కోషాధికారి దీప, ఉపాధ్యక్షురాలు, సహాయా కార్యదర్శి నవనీత, కల్పన, అమృత, అనసూయ, లక్ష్మి, హేమలత, సునంద, వాణి, సంధ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

3వ రోజు రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో మాల కమ్యూనిటీ హాలు కట్టించాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారు చంద్రయ్య ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి మూడవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు బండారి చంద్రయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి మాల సంఘానికి కమ్యూనిటీ హాలు కట్టించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ నిజాంపేట మండల కేంద్రంలో దళితులు దీనస్థితిలో ఉన్నారని, ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని ఆరోపించారు. చిలుకలమ్మ గుడి నుంచి నస్కల్ ఎక్స్ రోడ్ వరకు సిసి రోడ్డు నిర్మించి డ్రైనేజ్ కట్టించాలని ఐదు సంవత్సరాల నుంచి మొరపెట్టుకున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. అదేవిధంగా నిజాంపేట మండల కేంద్రంలో బహుజనులు దళిత సంఘాలు ఎప్పుడైనా సమావేశాలు, సభలు నిర్వహించుకోవాలన్నా ఇబ్బందిగా ఉందన్నారు. ఇతర గ్రామాల సంఘాల నాయకులు నిజాంపేట మండల కేంద్రంలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే రూ.50 లక్షలతో కూడిన అంబేద్కర్ భవనాన్ని కట్టించాలన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వెంటనే నిజాంపేట మాల సంఘానికి కమ్యూనిటీ భవనాన్ని కట్టించి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరునాహరి శ్రీనివాస్, టేకుమల్ రాజు , తదితరులు పాల్గొన్నారు

అదుపుతప్పి కారు బోల్తా వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొల్చారం





అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొల్చారం మండలం పారా బాయిల్డ్ రైస్ మిల్ మూలమలుపు వద్ద మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మెదక్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో డ్రైవర్ ఒక్కరే ఉన్నారు. ప్రమాదానికి కారణం డ్రైవర్ మద్యం సేవించి నడపడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు.

సర్ధన గ్రామంలో ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేత

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫాను హవేలీ ఘనపూర్ వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్ ముస్లిం కుటుంబాలకు అందజేశారు. మంగళవారం మండల పరిధిలోని సర్ధన గ్రామంలో వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ ఎండి నవాజ్ హవేలీ ఘనాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రాజేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కిషన్, గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడు జవాజి పెంటయ్య ముదిరాజ్ పార్టీ కార్యకర్తలు బిక్షపతి ముదిరాజ్, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



నవతెలంగాణ - నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుళ్ల గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన గొట్టిపర్తి బాలా గౌడ్ మృతి చెందగా, అతని భార్య శోభకు తీవ్ర గాయాలై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న శోభ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పంచాయతీ రాజ్ మినిస్టిరియల్ ఉద్యోగ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ యూనిట్ పంచాయతీ రాజ్ మినిస్టిరియల్ ఉద్యోగుల సంఘం కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి.రామ్ మనోహర్, ఉపాధ్యక్షులుగా ఎస్పీ అర్చన , లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డి నరేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రమేష్, కోశాధికారిగా బలరాం, ఆర్గనైజేషన్ సెక్రటరీగా స్వామి, మెంబర్లుగా అలేఖ్య, బిక్షపతి, మల్లేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవాచారి శేఖర్ లు వ్యవహరించారు.

ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తుల ఆహ్వానం

● కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్ రూరల్

ఎలాంటి వివాదాలు లేని ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఈ నెల 30వ తేదిలోగా దరఖాస్తు చేసుకునేలా తహసీల్దార్‌లు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జి.ఓ. 58,59పై అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి ఆర్.డి.ఓ.లు, తహసీల్దార్ల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఈ సమాచారం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 ప్రకారం 125 చదరపు గజాలలోపు ఇంటి స్థలాలను ఉచితంగా, ప్రభుత్వ ఉత్తర్వు నెంబరు 59 ప్రకారం 125 చదరపు గజాల పైన ఉన్న ఇంటి స్థలాలకు మార్కెట్ రేటు ప్రకారం ధర చెల్లించిన వారికి పట్టాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే లబ్ధిదారుడు జూన్ 2, 2020 కంటే ముందు అట్టి స్థలంలో ఖచ్చితంగా ఇంటి నిర్మాణం గావించి ఉంటున్నట్లు విద్యుత్ లేదా ఇంటి పన్ను చెల్లిస్తున్న రసీదులు ప్రూఫ్‌గా సమర్పించవలసి ఉంటుందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 30 లోగా సమీపంలోని మీ సేవా కేంద్రాలలో యూజర్ చార్జీలు చెల్లించి ఇంటి క్రమబద్ధీకరణకై దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమాచారాన్ని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా గ్రామాలలో టామ్ టామ్ ద్వారా, కరపత్రాల ద్వారా, కార్యాలయాలలో నోటీసు బోర్డులపై ప్రదర్శించడం ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని



తహసీల్దార్లకు సూచించారు. ప్రధానంగా మునిసిపల్ ప్రాంతాలలో, అన్యాక్రాంతం అధికంగా జరిగిన ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ.లు సాయి రామ్, శ్యామ్ ప్రకాష్, మైన్స్ ఏ.డి. జయరాజ్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్ శిబిరాలకు అనూహ్య స్పందన

● జిల్లా కలెక్టర్ రాజార్షి షా

నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన మహిళా క్లినిక్‌లకు మంచి స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలో పీహెచ్సీలో ఏర్పాటు చేసిన ఆరోగ్యం మహిళా క్లినిక్ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చందు నాయక్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాలకు జిల్లాలో మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని వారన్నారు. ఆరోగ్య మహిళలను చక్కగా వినియోగించుకుంటున్నారన్నారు. ఏపిఎంలు మహిళా సంఘాలు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ద్వారా మహిళలు క్లినిక్‌లను సంపూర్ణంగా వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. వెల్దుర్తి పిహెచ్సిలో డాక్టర్స్ మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. మహిళా సిబ్బందితో నడిచే క్లినిక్‌లలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో మరో ఎనిమిది ప్రాంతాల్లో ఆరోగ్యం మహిళ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, అందుకు సంబంధించిన సిబ్బంది హైదరాబాదులో శిక్షణ పొందుతున్నారన్నారు.

రైతుల పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మాట్లాడారు జిల్లాలో 406 కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇందులో బాగానే వెల్దుర్తి మండల వ్యాప్తంగా 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. వారి ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. తహసీల్దార్ ఎంపీడీవో ఎంపీవో ఏపీవో వ్యవసాయ



అధికారులు. ఈ కేంద్రాలను పరిశీలించి తగు సన్నాహక ఏర్పాటు చేస్తున్నారన్నారు ధాన్యం కొనుగోలు వివరాలు నమోదుకు కొత్త వెర్షన్ టాబులు కొనుగోలు చేస్తున్నామన్నారు రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేస్తామని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష సౌజన్య ఎం పి హెచ్ ఓ ప్రదీప్ కుమార్ ఏఎన్ఎం వైద్య సిబ్బంది మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు ఉన్నారు.

కలగానే మిగిలిన డిగ్రీ కళాశాల ఏర్పాటు

- ముఖ్యమంత్రి హమీ ఇచ్చి ఐదేళ్ళయిన నెరవేరని హమీ
- ఎన్ని సార్లు వినతి చేసినా స్పందించడంలేదు
- ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు సాయిసమర్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించి ఐదేళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు విద్యార్థుల కల నెరవేరడంలేదని కేవలం హమీగానే మిగిలి పోయిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఉస్మానియ యూనివర్సిటీ నాయకులు సాయిసమర్ పేర్కొన్నారు. మంగళవారం తూప్రాన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం జనవరి 15న తూప్రాన్‌లో యాభై పడకల ఆసుపత్రి ప్రారంభానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తూప్రాన్‌లో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. దాంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే తూప్రాన్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్టు సభలో ప్రకటించినట్టు గుర్తు చేశారు. అందుకు అధికారులు కూడా డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం స్థానికంగా స్థలాన్ని కూడా గుర్తించినట్టు ఆయన తెలిపారు. అయినప్పటికి ముఖ్యమంత్రి హమీ ఇచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం లేదని అన్నారు. దాంతో విద్యార్థులు డిగ్రీ చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొం దన్నారు. కొందరు ఆర్థికంగా ఇబ్బందులతో చదువును మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తూప్రాన్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలకు, జిల్లా కలెక్టర్ దరఖాస్తుల ద్వార దృష్టికి కూడా తీసుకువెళ్లినట్టు తెలిపారు. అయినప్పటికి ఇప్పటి వరకు అధికారుల నుంచి కానీ మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని తెలిపారు. తూప్రాన్ మనోహరాబాద్ మండలాలు సీఎం కేసీఆర్ నియోజక వర్గంలో ఉన్నప్పటికి కనీసం ఆయనే ఇచ్చిన హమీని నెరవేర్చ కపోవడంతో పై చదువులకు వెళ్లె విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి వెంటనే తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలని ఉస్మానియా యూనివర్సిటి నాయకులు సియాసమర్ కోరారు.

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఒక వరం

మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-చిలిపిచెడ్



ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం చిలిపిచెడ్ మండలం చిట్కుల్‌కు చెందిన జీ వెంకటేష్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎల్ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగ పడుతుందన్నారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నదన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంతో కార్యకర్తల్లో నూతనోత్సాహం

నర్సాపూర్ నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

నవతెలంగాణ-నర్సాపూర్

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపాలిటీ, నర్సాపూర్ మండల నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరి నర్సాపూర్ ప్రధాన రోడ్డు గుండా సాయి కృష్ణ గార్డెన్‌కు చేరుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర మాదిరిగా దేశాన్ని అభివృద్ధి పరిచేందుకే దేశంలో బీఆర్ఎస్ పార్టీని సీఎం కేసీఆర్ స్థాపించారని గుర్తు చేశారు. త్వరలో కాలేశ్వరం నీళ్లను తీసుకువచ్చి నర్సాపూర్ నియోజకవర్గంలోని చెరువుకుంటలను నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 40 కోట్లు నిధులు విడుదల చేసి సీసీ రోడ్లు పనులతో పాటు పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాల్లో 52 కోట్లతో సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ ఆర్టీసీ బస్ డిపో నిర్మాణంతో పాటు పీజీ కళాశాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. వచ్చే నెలలో ఇండ్లు లేని నిరుపదలను గుర్తించి అర్హులైన వారికి ఇండ్లు



మంజూరు చేస్తానని అన్నారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నితుడని, నర్సాపూర్ అభివృద్ధికి అత్యధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. నర్సాపూర్ మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో మదన్ రెడ్డిని ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి ,జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, వైస్ ఎంపీపీ పి వెంకట నర్సింగరావు ,జడ్పిటిసి భబ్య నాయక్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ ,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, మాజీ ఎంపీపీ లలిత ,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, నాయకులు శశిధర్ రెడ్డి ,సంతోష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, శివకుమార్, రాజేందర్, తదితరులు ఉన్నారు.

పద్మ శాలీలు ఐక్యంగా ఉండాలి

ఏడుపాయల్లో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

అఖిల భారతీయ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మ్యాదం బాబురావు



నవతెలంగాణ-పాపన్నపేట

పద్మశాలీలంతా ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు పేర్కొన్నారు. అఖిల భారతీయ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం ఏడుపాయల గోకుల్ షెడ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం రెండుగా చీలి పోతే అభాసుపాలవుతామని ఆయన అభివర్ణించారు. ఈ నెల 23న హైదరాబాద్‌లోని అఖిల భారత సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రతీ ఒక్కరు మెంబర్‌షిప్ పూర్తి చేయాలన్నారు. మ్యాకల జయరాములు ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తిరిగి మెంబర్ షిప్ చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ సొసైటీ అధ్యక్షులు బొద్దుల సంతోష్, కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ, పెద్దశంకరం ఎంపీపీ జంగం శ్రీనివాస్, పాపన్నపేట గ్రామ అధ్యక్షులు వళ్ళం దేశీ శ్రీనివాస్, మెదక్ ఉపాధ్యక్షులు షెట్టయ్య, చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు, ప్రధాన కార్యదర్శి పాడెపు నారాయణ, మెదక్ పట్టణ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, రంగంపేట గ్రామ నాయకులు పద్మా భిక్షపతి నేత, నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మైనార్టీల సంక్షేమం

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని మసీదులో మంగళవారం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు పనిచేస్తున్నట్లు తెలిపారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఎక్కడ కూడా మత ఘర్షణలు లేకుండా మతసామరస్యంతో పాలన కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో దేశ సమైక్యత కోసం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలను చేపడతారని ప్రతి ఒక్కరూ మతసామరస్యంతో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ కొక్కొండ దీపక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్



రెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్ చారి, నాయకులు సత్య నారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, ఆత్మా డైరెక్టర్ ఈ సూరి గోవర్దన్, నాయకులు మాచిరెడ్డి కృష్ణారెడ్డిలతోపాటు మండలంలోని సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

హిందూ ముస్లింలు సోదర భావంతో ఉండాలి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి ,ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలో హిందూ ముస్లింలు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకోని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిం మత పెద్ద వారి ఆచారం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలతో కలిసి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డిలు. ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని ముస్లింల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నర్సాపూర్ పట్టణంలో ముస్లిం ఖబ్రస్తాన్ కు ఐదు ఎకరాల స్థలం కేటాయించడంతో ముస్లిం మహిళా సమైక్య భవనం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లింలు వచ్చే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ముస్లిం సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు హబీబ్ ఖాన్ ,లాయక్ అలీ, కాలేక్, ఇబ్రహీం, ఇంతియాజ్ ,మాజీ ఎంపీపీ లలిత, మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

సేవలను గుర్తు చేసుకొని కంటతడి పెట్టిన గ్రామ మహిళలు

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలోని నస్కల్ గ్రామంలో మంగళవారం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రేమలత బదిలీపై ఉత్తర్వులు రాగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆత్మీయ వేడుకలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి కార్యదర్శిగా గత తొమ్మిది సంవత్సరాలుగా తమకు , తమ గ్రామానికి అనేక సేవలందించి ప్రజలలో కలిసిమెలిసి ఉంటూ సమస్యలు రాకుండా గ్రామానికి అనేక సేవలు అందించిన గొప్ప ఉద్యోగిగా అభివర్ణించారు ప్రేమలత తమ గ్రామంలో మాలో ఒకరిగా కలిసిపోయి ప్రతి ఇంటింటికి తన ఉద్యోగ బాధ్యతను నెరవేర్చారని, ఒకవేళ గ్రామం నుంచి ఏవైనా ఆమె మనసుకు ఇబ్బంది కలిగే అంశాలు ఉన్న మర్చిపోయి తమ గ్రామాన్ని ఆశీర్వదించాలని తెలిపారు అలాగే కార్యదర్శి ప్రేమలత మాట్లాడుతూ నస్కల్ గ్రామానికి తాను ఉద్యోగిగా బాధ్యతలు తీసుకుని రావడం వల్ల ఒక్కొక్కసారి గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యల వల్ల ఇబ్బందులు కలిగిన తదనంతరం మరిచిపోయి.పని చేసుకున్నానని ప్రజలు కూడా తనకు ప్రతి స్థాయిలో సహకరించి తనను ఈ ఊరు ఆడిబిడ్డగా చూసుకున్నందుకు అందరికీ రుణపడి ఉంటానని అన్నారు అనంతరం కార్యదర్శిని గ్రామ పాలకవర్గం శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగ కవిత రాజు ఉపసర్పంచ్ తీగల జ్యోతి ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు కార్యదర్శి మమత వార్డు సభ్యులు కళావతి దేవలక్ష్మి మంజుల హబీబ్ నవీన్ ఏపీవో శ్రీనివాస్ హెచ్ఎం దుర్గయ్య డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ తీగల శ్రీనివాస్ గౌడ్ దుర్గయ్య ఎల్లం యాదవ్ నాతి లక్ష్మా గౌడ్ మోహన్ రెడ్డి రమేష్ గౌడ్ ఎల్లారెడ్డి పరశురాములు ఆయా గ్రామాల కార్యదర్శిలు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ గ్రామ వీఆర్ఏలు గ్రామ సఫాయి కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- జిల్లా మార్కెటింగ్ డీపీఎం కరుణాకర్

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ డీపీఎం కరుణాకర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యలయంలో కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులకు శిక్షణ ఏర్పాటు చేశారు. యాసంగి వరిదాన్యం ఏ గ్రేడ్ రకానికి రూ.2060,సాధారణ రకానికి రూ.2040 కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలో ప్రారంభించనున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కరుణాకర్ సూచించారు. ఏపీఎం నర్సయ్య,ఏఓ సంతోష్, ఎంపీఓ విష్ణు వర్ధన్,ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏజెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ కానుకలు

నవతెలంగాణ-ములుగు



ఏ జెడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కానుకను ములుగు మండల పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజి రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, చిన్న తిమ్మాపూర్ సర్పంచ్ మహేష్ యాదవ్‌లు చిన్న తిమ్మాపూర్ తునికి బొల్లారం నర్సాపూర్ సింగాయపల్లి గ్రామాల 40 కుటుంబాలకు సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ నజీర్ జహింగీర్ సందీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్, హరీష్ రావులను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

- రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్

నవ తెలంగాణ-గజ్వేల్



మంత్రి హరీశ్ రావును కాంగ్రెస్ నాయకులు బట్టి విక్రమార్క విమర్శించడం సిగ్గుచేటని రైతుబంధు సమితి కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భజన శాఖ అనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి హైదరాబాద్‌కు వస్తే ముఖ్యమంత్రి కలవలేదు అంటున్న కిషన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ వచ్చి రాష్ట్రానికి ఏం నిధులు ఇచ్చారో చెప్పాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనరు కేంద్రం నుంచి నిధులు తీసుకురారు ఉపాధి హామీ పథకాన్ని క్రమక్రమంగా నిర్వీర్యపరుస్తూ నిధులను తగ్గించి 100 రోజుల పని దినాలను తగ్గిస్తూ పేదల పొట్ట కొడుతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ ఆదానీ, అంబానీ ఆస్తులు పెంచుతున్నారన్నారు. బీజేపీ కాంగ్రెస్ నాయకులకు అధికార యావ తప్ప తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఇష్టం లేదన్నారు. మీ వైఖరి మారకపోతే బీజేపీ కాంగ్రెస్‌కు ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చులి మైపాల్ తాడెం దశరథం, నాయకులు కంకణాల చిన్న మల్లేశం, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఆర్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చు

- వైద్యాధికారి నాగరాజు

నవతెలంగాణ-మిరుదొడ్డి



హఠాత్తుగా గుండె ఆగి పోవడం వల్ల జరుగుతున్న మరణాలను సీపీఆర్‌తో కాపాడే అవకాశం ఉందని వైద్యాధికారి నాగరాజు అన్నారు. మిరుదొడ్డి రైతు వేదికలో మండల స్థాయి ఉద్యోగులు, పోలీస్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన నిర్వహించారు. మిరుదొడ్డి వైద్యాధికారి సమీనా సుల్తానాతో కలిసి సీపీఆర్ చేసి ఆగిపోయిన గుండె నుంచి రక్త ప్రసరన జరిపించదానికి వీలు కలుగుతుందని వివరించారు. గుండె నుంచి రక్త సరఫరా నిలిచి పోతే మనిషి మరణించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని వెంటనే గమనించి సీపీఆర్ చేస్తే మనిషి ప్రాణాన్ని నిలబెట్ట వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, మండల పరిషత్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పరీక్ష

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పరీక్ష ఈనెల 23వ తేదిన నిర్వహిస్తున్నట్లు గురుకుల పాఠశాల తొగుట (రాంపూర్) ప్రిన్సిపాల్ మెర్సీ వారుదిని తెలిపారు. మంగళవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 23వ తేదీన ఉదయం 10 గం. నుంచి మధ్యాహ్నం 01 గం. వరకు రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్స్ వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

నవతెలంగాణ-కొండపాక



సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కొండపాక పీహెచ్‌సీ డాక్టర్ శ్రీధర్ అన్నారు మంగళవారం ఎంపీపీ సమావేశ మందిరంలో రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి సందర్భాల్లో సీఆర్‌పీ ఏ విధంగా చేయాలో వారికి వివరించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామేశ్వర్, ఎంపీడీవో రాంరెడ్డి సుధాకర్ స్థానిక సర్పంచ్ మాధురి తదితరులు పాల్గొన్నారు

నాట్య విజ్ఞాన్ గోనె మౌనికకు డాక్టరేట్ అవార్డు

నవతెలంగాణ - సిద్దిపేట



ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు వారు సిద్దిపేట జిల్లాకు చెందిన నాట్య విజ్ఞాన్ గోనె మౌనిక ను కళా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి ఈనెల 29న డాక్టరేట్ అవార్డుతో సత్కరిస్తున్నట్టుగా స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. గోనే మౌనిక ను సిద్దిపేట ఏసీపీ దేవా రెడ్డి, శ్రీ విజ్ఞ రాజ కూచిపూడి అకాడమీ ప్రధాన కార్యదర్శి శివ్వా శివకుమార్, సరస్వతి రామశర్మ, దొంతి రవి, వాడకట్టు మురళి, నర్సింహా రెడ్డి అభినందించారు. తమ కూతురుకు డాక్టరేట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని మౌనిక తల్లి వందన, తండ్రి పురుషోత్తం తెలిపారు.

కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2023-2024 సంవత్సరానికి 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 5 సీట్లు, 8వ తరగతిలో 5 సీట్లు, 9వ తరగతిలో 10 సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కొత్తగా ప్రవేశాలకు దరఖాస్తులు పొందగోరు అభ్యర్థులు వారి ఆధార్ కార్డు జిరాక్స్ ,రెండు ఫొటోలు ఈ నెల 24 వ తేదీ లోపు పాఠశాల లో ఇవ్వాలని,వివరాలకు ఫోన్ నెంబర్ 9652108006 లకు సంప్రదించాలని తెలిపారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కూక్



మండల కేంద్రమైన మర్కూక్ గ్రామానికి చెందిన తుప్పతి లక్ష్మయ్య (60) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం భాదిత కుటుంబ సభ్యులను మర్కూక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ మాధవరెడ్డి ,నాయకులు నాగరాజు, అయ్యన్న ,తదితరులున్నారు

వంటేరు వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-ములుగు

వంటేరు ప్రతాప్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీజేపీ ములుగు మండల నాయకులు, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు సిద్ది ప్రేమలత కృష్ణ రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జ్ కొత్త రామకృష్ణ రెడ్డి, అయ్యన్నగారి విజయ భాస్కర్ రెడ్డి, నాయకులు యంజాల రేగొండ, ఓబీసీ మండలాధ్యక్షులు బబ్బురి స్వామి గౌడ్ అన్నారు. ములుగులో మీడియాతో మాట్లాడుతూ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈటెల రాజేందర్‌ను విమర్శించడం సరియైన పద్ధతి కాదన్నారు. ఈటల రాజేందర్ తప్పు చేసి ఉంటే హుజురాబాద్ నుండి మళ్లీ గెలవక పోయేదని అన్నారు. ఈటల రాజేందర్ ప్రజల చేత గెలుపొందారని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ అని, మీ ముఖ్యమంత్రి చెప్పినవన్నీ అబద్ధాలేనని అన్నారు. ఈటల రాజేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక పై ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పరిశ్రమల కోసం ఎంత భూమి అయినా సేకరిస్తారా?

- పేదల ఇళ్ల స్థలాల కోసం భూమి దొరకడం లేదా?
- మరో 3 500 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కావాలి
- ప్రతి లబ్ధిదారునికి 120 గజాల స్థలం ఇవ్వండి

నవతెలంగాణ- గజ్వేల్



పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి వేలాది ఎకరాల భూములను ప్రభుత్వం భూమిని సేకరిస్తుంది. గజ్వేల్, వర్గల్, ములుగు మండలాల్లో వేలాది ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సేకరించారు. పరిశ్రమలు మాత్రం ఏర్పాటు చేయడం లేదు. ప్రతిపాదన పెట్టామని చెప్పడం తప్ప తొమ్మిది సంవత్సరాల్లో గజ్వేల్ నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. భూములు మాత్రం వేలాది ఎకరాలు సేకరించారు. అదే పేదల ఇళ్ల స్థలాల కోసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20 ఎకరాల స్థలం అధికారులకు దొరకడం లేదంటే విడ్డూరంగా ఉంది. ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం వందలాది ఎకరాలు సేకరించిన రెవెన్యూ అధికారులు 3,500 మంది మిగిలిన లబ్దిదారుల కోసం భూమి దొరకడం లేదని చెప్పడం సిగ్గుచేటని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో సుమారు 20 ఎకరాలకు భూమిని సేకరించి డ్రా పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రానివారికి 120 గజాల స్థలం చొప్పున ప్రభుత్వం కేటాయిస్తే సమస్య పరిష్కారమవుతుందని ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ 9 సంవత్సరాల క్రితం గజ్వేల్‌లో 5 వేల ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి పేదలకు హామీ ఇచ్చి వదిలేశారు. కేవలం 1,250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇప్పుడు పేదల మధ్య సమస్యను తెరపై తెచ్చారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే మున్సిపల్ పరిధిలో అనేక ప్రభుత్వ భూమి ఉంది. 20 ఎకరాల వరకు సేకరించి మిగతా వారికి స్థలం ఇచ్చి ప్రభుత్వ స్కీం మూడు లక్షల అమలు చేయాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు. రెండు నెలలుగా ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగడంతో పాటు ధర్నాలు రాస్తారోకోలు వినతిపత్రాలు అందిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి హరీష్ రావు, సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, గజ్వేల్ ఆర్డీఓ విజేందర్ రెడ్డి, గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని పేదలు కోరుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింతగా చేస్తామని డబుల్ బెడ్ రూమ్ సాధన సమితి సభ్యులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం దిగి రాకపోతే ఇప్పటివరకు ప్రభుత్వం గజ్వేల్ పట్టణంలో సేకరించిన భూమిలో గుడిసెలు వేసుకుంటామని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

30 ఏళ్లుగా అద్దెకు ఉంటున్న



గజ్వేల్ పట్టణంలో 30 ఏళ్లుగా అద్దె ఇంటిలోనే ఉంటున్నాం. నలుగురు బిడ్డలు ఉన్నారు. నెలకు రూ.6 వేల ఇంటి అద్దె చెల్లిస్తున్నాం. గజ్వేల్ పట్టణంలో చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్నాం. ప్రభుత్వం కనీసం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వటం లేదు. 120 గజాల స్థలం ఇవ్వండి. ప్రభుత్వ స్కీమును అమలు చేయండి.

- తలకొక్కుల పద్మ

స్థలం ఇవ్వాలి



మా బతుకంతా అద్దె బతికే. 25 సంవత్సరాల నుంచి గజ్వేల్ లోనే అద్దెకు ఉంటున్నాం. ఇళ్ల స్థలాల కోసం 20 సార్లకుపైగా వినతిపత్రం అందించాం. డబుల్ బెడ్ రూమ్ ఇంటి స్థలం ఇవ్వలేదు. సర్కారు 120 గజాల స్థలం ఇవ్వాలి.

- చల్వ లక్ష్మి

ఇంకెంతకాలం అద్దెకు



ఇంకెంతకాలం అద్దె ఇంట్లో ఉండాలి. నేను గజ్వేల్‌కు వచ్చి కిరాయి ఇంటిలోనే ఉంటున్నా. కాంగ్రెస్ తెలుగుదేశం టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలకు ఇంటి స్థలం కోసం దరఖాస్తు పెట్టుకున్నా రాలేదు. కేసీఆర్ దయచేసి ఇంటి స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి.

- ఆదెపు సత్యనారాయణ

చేసిన కష్టం అద్దెకే..



నేను చేసిన కష్టం అద్దె కట్టడానికే సరిపోతోంది. గజ్వేల్ కొచ్చి 25 సంవత్సరాలు దాటుతుంది. ఆడపిల్లలు ఉన్నారు. సొంత ఇల్లు లేదు. అద్దె కట్టడం వల్ల పూట గడవడం కష్టంగా మారింది. ప్రభుత్వం దయ తలచి 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి.

- గున్నాల నరసింహులు

గజ్వేల్ పట్టణంలో అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, 120 గజాల స్థలం ఇవ్వాలని సీ పీ ఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో వేలాది ఎకరాల భూసేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్న ప్రభుత్వం పేదల నివాసానికి జాగా దొరకడం లేదా అని ప్రశ్నించారు. పదేళ్ల కింద గత ప్రభుత్వం 2500 మందికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన వాటన్నిటి రద్దుచేసి మంచి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కటిస్తానని తెలిపి పది సంవత్సరాలు దాటిన ఇంతవరకు ఒక్కరికి కూడా కట్టి ఇవ్వలేదని అన్నారు. పైగా ఈ 10 సంవత్సరాల కాలంలో అనేక మంది పేదలు గజ్వేల్ కు వలస వచ్చి అడ్డా కూలీలుగా ఆటోడ్రైవర్లుగా పరిశ్రమంలో కాంట్రాక్ట్ కార్మికులుగా జీవనం కొనసాగిస్తుంటే లబ్దిదారుల సంఖ్య పెంచాల్సింది పోయి కేవలం 1550 మందిని ఎంపిక చేసి వాటిలో నుండి 1100 మందిని డ్రా తీసిన వాటిలో కూడా ఎక్కువమంది అనర్హుల పేర్లు ఉన్నాయన్నారు. అద్దెకు ఉంటున్న వారి, ఇండ్లు లేని పేదల పేర్లు లేవని విమర్శించారు. సమగ్రంగా సర్వే నిర్వహించకుండా పేదలను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికలకు ముఖ్యమంత్రి 5000 కుటుంబాలకు ఇల్లు ఇస్తామని తెలిపి నేటి వరకు ఇవ్వలేదని అన్నారు. అవసరమైన భూసేకరణ జరిపి గజ్వేల్ పట్టణవాసులందరికీ 120 గజాల స్థలం డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద మాట్లాడుతూ పెరుగుతున్న ఇంటి అద్దెలు లతో నిత్యవసర సరుకుల ధరలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ 120 గజాల స్థలం ఇవ్వకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల మద్దతు తీసుకొని ఆందోళన ఉధృతం చేస్తామని ప్రత్యక్ష కార్యాచరణ కు దిగుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సందీప్ రంగారెడ్డి. బాసయ్య, బాబురావు, పద్మ కవిత ,అనిత, రాణి, లక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న మోడీ

- ప్రజా చైతన్య యాత్రలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



నిత్యవసర సరుకుల ధరలతోపాటు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అమ్ముతున్న బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బీజేపీకి హఠావో-దేశ్ కి బచావో అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాచైతన్య యాత్రలో భాగంగా మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రానికి చేరుకుంది. నాయకులు ఘన స్వాగతం పలికారు. కొమురవెల్లి మండల కేంద్రంలో చౌరస్తా వద్ద జరిగిన యాత్రలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాగం అమలుకావడం లేదన్నారు. ప్రధానమంత్రి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయడం లేదని దేశంలోనే సంపన్నుడైన ఆదాని రూ.3 లక్షల వేల కోట్లు బ్యాంక్‌లకు బకాయి ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకంటే ఇద్దరు గుజరాతీయులేనన్నారు. కేంద్రం బిఎస్ఎన్ఎల్, ఎల్.ఐ.సి, విద్యుత్ వంటి సంస్థలను ప్రవేటికరణ చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించకుండా సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారం మోపుతుందన్నారు. అధికారంలోకి రావడానికి బీజేపీ మతోన్మాద రాజకీయాలు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ స్థాయి వ్యక్తులు రాజకీయాలలో వుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రకటించిన సంక్షేమ పథకాలు యువతకు నిరుద్యోగ భృతి, 57 సంవత్సరంల వారికి ఆసరా పెన్షన్, డబుల్ బెడ్ రూంలు,రేషన్ కార్డులు అమలు కావడం లేదన్నారు. ధరణి తప్పిదం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పల్లె పల్లెకు సీపీఐ ప్రజల వద్దకు సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకుని భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద పవన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాండ్ర సదానందం, గడిపే మల్లేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, గూడెం లక్ష్మి, కిష్టపురం లక్ష్మణ్,మల్లం అంజయ్య, కనుకుంట్ల శంకర్, ఉడుగుల శ్రీనివాస్, యాద పద్మ, కుడిక్యాల పద్మ, పొన్నబోయిన మమత, బండారి సిద్దులు, బూడిద సదాశివ, గూడెపు సుదర్శన్, వలబోజు నరసింహాచారి, రామగళ్ళ నరేష్, లక్ష్మీనారాయణ, సంగెమ్ మధు, మల్లమ్మ, చింతల బాబు, వెలుగల మురళి, తిగుళ్ల కనకయ్య, బెక్కంటి సంపత్, పొన్నబోయిన మహేందర్, బండారు కనకయ్య, కర్రే అంజనేయులు, గజ్జల సురేందర్, బింగి దుర్గయ్య, ఏగుర్ల ఎల్లయ్య, ఉడుత సత్యనారాయణ, సిద్దిరాం భద్రయ్య, ఎలుక పెల్లి శంకర్, ఇమ్మడి కిష్టయ్య, బియ్య రాజు, చేర్యాల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణ సమస్యలను పరిష్కరించాలి

- కుక్కల, కోతుల దోమల బెడదలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడాలి
- సీపీఐ (ఎం) సిద్దిపేట అర్బన్ మండల కమిటీ డిమాండ్.బి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట పట్టణంలో అసంపూర్తిగా ఉన్న అంతర్గత రోడ్లను నిర్మాణం పూర్తి చేయాలని, కుక్కల, కోతుల, దోమల బెడద నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిద్దిపేటఎం సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మిషన్ భగీరథ పైప్ లైన్ నిమిత్తం అంతర్గతంగా ఉన్న సీసీ రోడ్లను పగలగొట్టి మధ్యలో అండర్ డ్రైనేజీతో పాటు మిషన్ భగీరథ వాటర్ కోసం తవ్వకాలు చేసి వాటిని అసంపూర్తిగానే వదిలేసిన పరిస్థితి ఉందన్నారు. దీంతో పలు కాలనీలో వాహనదారులకు, ప్రజలకు అసౌకర్యంగా ఉందని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డును మరమ్మతులు చేయాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలో కుక్కలు, కోతుల, దోమల బెడదల వల్లప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుక్కలు, కోతులు వికృత చేష్టల మూలంగా వీధుల వెంట ప్రజలు నడవాలంటే తమ ప్రాణాలను అరి చేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున అధికారులు స్పందించి కుక్కలను కోతులను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగాయని వాటి కారణంగా అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ) ఎం సిపిఎం నాయకులు కొండం సంజు, వంగ రవీందర్ రెడ్డి, జాలిగాపు శిరీష, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో గుండెపోటు మరణాలు తగ్గించవచ్చు

నవతెలంగాణ-రాయపోల్



ఇటీవల వయసుతో సంబంధం లేకుండా యువకులు అధిక శాతం అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణాలు సంభవిస్తున్నాయని, వాటిని నివారించడానికి సీపీఆర్ ఎంతో ఉపయోగపడుతుందని రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ మహేరాజ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో సీపీఆర్‌పై పోలీసులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితాలలో మనుషులు ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గిస్తున్నారని శారీరక శ్రమ ఉండడం లేదని సుఖ జీవితానికి అలవాటు పడుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి మనిషికి వ్యాయామం తప్పనిసరన్నారు. ప్రస్తుత కాలంలో చిన్న పెద్ద వయసు తారతమ్యం లేకుండా గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. అలాంటి వ్యక్తులు గుండెపోటుకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లినప్పుడు తక్షణమే 108 వాహనానికి సమాచారం అందించి సీపీఆర్ చేసినట్లయితే వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. సీపీఆర్ ద్వారా 50 శాతం మంది ప్రాణాలు రక్షించవచ్చని దీనిపై అందరూ అవగాహన పెంచుకొని అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే ప్రాణదాతలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో మునయ్య, ఆర్ఐ భాను ప్రకాష్, ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఏఈఓ ప్రశాంత్, ఆరోగ్య సిబ్బంది రాము, లింగం, మంజు, పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- 29న జరిగే లేబర్ కమిషనర్ కార్యాలయం ధర్నా
- పోస్టర్ ఆవిష్కరణ లో సీఐటీయు జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి పిలుపు..

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఏప్రిల్ 29వ తేదీన హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి కార్మికులను కోరారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో హమాలీ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న మాదిరిగానే అన్ని రకాల బెనిఫిట్స్ కల్పించేందుకు హమాలీ కార్మికులకు కూడా బెనిఫిట్స్ అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే హమాలీ కార్మికులు తమ రక్తాన్ని చిందించి అనేక రకాల సేవలందించినటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ముందు వరుసలో హమాలీ కార్మికులకు అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని 50 సంవత్సరాలు పైబడిన అమాలీ కార్మికుడికి రూ.6 వేల పెన్షన్ అందించాలని, ప్రమాదాలు సంభవిస్తే ఎక్స్ గ్రేషియా లాంటివి చెల్లించాలని కోరారు. . ప్రభుత్వ స్పందించకపోతే ఈ సమస్యలపై రాబోయే కాలంలో మరింత ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు గొప్ప పథకం

నవతెలంగాణ - సిద్దిపేట



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలలో కంటి వెలుగు ఒక గొప్ప పథకమని, పేదల జీవితాలలో వెలుగులను నింపుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణ 40 వ వార్డులోని ఎన్జీవోస్ భవన్ లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ తడూరి సాయికుమార్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మాధవి, మున్సిపల్ , ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

నవతెలంగాణ- గజ్వేల్



గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు లేకపోవడంతో అదే గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ భిక్షాటన చేసుకుంటున్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో ఊరంతా శుభ్రం చేసేందుకు ఇద్దరే కార్మికులు ఉన్నారు. దాసరి చిన్న యాదయ్య, దార చంద్రయ్య కార్మికులకు నాలుగు నెలల నుండి ప్రభుత్వం నుండి జీతభత్యాలు రావడం లేదు. పస్తులు ఉండే పరిస్థితి రావడంతో కార్మికులకు భిక్షాటన చేసుకుందామని ఆలోచనతో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ భిక్షాటన వెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చాలీచాలని జీతం ఇవ్వడంతో పాటు ఆ జీతం కూడా నాలుగైదు నెలలకు ఒకసారి వస్తుందని అప్పటివరకు అప్పు చేసి కుప్పలు పెడుతున్నామని గ్రామపంచాయతీ కార్మికులు దాసరి చిన్న యాదయ్య, దార చంద్రయ్య ఆవేదన చెందారు. కుటుంబ పోషణ రావాలంటే అప్పులు చేయవలసి వస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పని చేస్తున్న కార్మికులకు జీతాలు నెలలు ఇవ్వకపోవడంతో భిక్షాటన చేసుకొని పూట వెళ్ళదీస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించి ఆదుకోవాలని గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామపంచాయతీ కార్మికులు దాసరి చిన్న యాదయ్య, దార చంద్రయ్య కోరారు.

అన్ని మతాలకు సమాన గుర్తింపు హర్షణీయం



నవతెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమాన గుర్తింపు ఇవ్వడం హర్షణీయమని కో ఆప్షన్ సభ్యుడు హైమ్మద్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన నూతన వస్త్రాలను కోఆప్షన్ సభ్యుడు ముస్లిం మహిళలకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్, నాయకులు మౌలానా, నిజాం, ఫయాజ్, జావిద్, ఆరిఫ్ పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్‌లో సోమవారం రాత్రి వేంకటేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా పుర వీధుల గుండా రథయాత్ర కొనసాగింది. మహిళ మండలి ఆధ్వర్యంలో కోలాటం కనులపండువగా నిర్వహించారు. గోవింద నామ స్మరణతో పురవీధుల్లో సందడి నెలకొంది.

యువత అన్ని రంగాల్లో రానించాలి



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని గాజులపల్ల గ్రామంలో పీఎస్ సేన ఆధ్వర్యంలో గత మూడు రోజుల పాటు క్రికెట్, వాలీబాల్ నిర్వహించిన గ్రామ స్థాయి క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ లో ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎంఎల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని తెలిపారు. కార్యక్రమంలో పీఎస్ సేన వ్యవస్థాపకులు పంజ స్వామి,మంజూరు,గాడి రాజు, ఆర్టిస్ట్ రాజు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలను మోసం చేస్తున్న మోడీ సర్కారు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

దేశ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ మోడీ సర్కారు తీరుపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజా చైతన్య బస్సుయాత్ర మంగళవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బస్సు యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు.అంగడి బజారు నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.గాంధీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించారు.సభలో వెంకటరెడ్డి మాట్లాడుతూ సీపీఐ అంటేనే మతతత్వ పార్టీ బీజేపీ ఎప్పుడు కక్షపూరిత ధోరణితో ఉంటుందని అన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టడానికి ఈడి, ఐటి, సిబిఐ,సంస్థల ద్వారా దాడులు చేపిస్తూ కేసులు పెట్టించడం అనేది కేంద్ర ప్రభుత్వం యొక్క దుష్ట



సంస్కృతి అని విమర్శించారు. దేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు చాలావరకు నేరచరిత్ర కలిగి ఉన్నారని అలాంటి వారి వల్ల ప్రజాస్వామ్యానికే తలవంపు అన్నారు.సీపీఐ కి జాతీయ హోదా పోతే కిరిటాలు ఏమి పోవని పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేస్తామని తెలిపారు. చేర్యాల ప్రాంత ప్రజలు గత కొన్నాళ్లుగా రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయాలని పోరాడుతున్నారని, వారి చిరకాల కోరికను సీఎం కేసీఆర్ స్పందించి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై పల్లె పల్లెకు ప్రజల వద్దకు సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు, లక్ష రూపాయల రుణ మాఫీ, రేషన్ కార్డులు, రైతులు ఇబ్బందులు పడుతున్న ధరణి పోర్టల్ సమస్యల పై సీఎం కేసీఆర్ ను చాలా సార్లు ప్రశ్నించామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద పవన్, కౌన్సిల్ సభ్యులు తాండ్ర సదానందం, గడిపే మల్లేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, గూడెం లక్ష్మి, కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, కుడిక్యాల కొడిక్యాల బాల్ మోహన్, ఉడుగుల శ్రీనివాస్, యాద పద్మ, కుడిక్యాల పద్మ, పోన్నబోయిన మమత, బండారి సిద్దులు, బూడిద సదాశివ, గూడెపు సుదర్శన్, వలబోజు నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని కాలరాస్తే సహించం

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవ తెలంగాణ -గజ్వేల్

పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కాలరాస్తే సహించేది లేదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ హెచ్చరించారు. ఉపాధి హమి చట్ట పరిరక్షణకు నరేగ సంఘర్షణ మోర్చా అధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్‌లో చేపట్టిన 100 రోజుల ధర్నాలో భాగంగా 55 రోజు మంగళవారం ధర్నాలో శంకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం, అధార్ అనుసంధానం, బ్యాంకు ఖాతాలు కోత్తగా తీయాలని రోజుకొ విధానం తీసుకవస్తు ఉపాది హమి పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.వంద రోజుల పని దినాలకు కేవలం 40 రోజుల సగటు పని దినాలు కల్పిస్తుం



దన్నారు.15 రోజులలో చెల్లించాల్సి న వేతనాలను రెండు సంవ త్సరాలు గా పెండింగ్ లో పెడుతు పనిహక్కుల ను ఉల్లంఘిం చడం తగద న్నారు. ఉపాధి హమి పని పట్ల కూలీలకు విముఖత కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంద న్నారు. వంద రోజుల పని దిన దినాలను 200 రోజిలు పెంచాలన్నారు.పని వద్ద కనీస సౌకర్యాలను,వెసవి అలవెన్స్‌ను రద్దు చేసి కూలీల శ్రమ దోపిడి కి పాల్పడుతు న్నారన్నారు. ఈ ధర్నాలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులికల్పన,నిర్మల రాజశేఖర్ పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మిరు దొడ్డి

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆ సంఘం నాయకులు మహేష్, బాబు అన్నారు. మంగళవారం మిడిదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. హమాలీ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని, కనీస వేతనం, గుర్తింపు కార్డులు, యూనిఫామ్, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. 55 సంవత్సరాల వయసు హమాలీలకు రూ.6 వేల పింఛన్ అందించాలన్నారు. కార్యక్రమంలో అశోక్ మహేష్, నవీన్, హరీష్ ,నథిన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - సిద్దిపేట

అనుమతి లేకుండా సిద్దిపేటలో తరగతులు నిర్వహిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండానే నడుపుతున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హోర్డింగ్స్‌ను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభించారన్నారు. సిద్దిపేట పట్టణంలో పెద్దపెద్ద హోర్డింగ్స్ పెట్టి ప్రజలను, విద్యార్థులను ఆనందోళన గురి చేస్తున్నారని అన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పాంప్లెట్స్ లో క్యూఆర్ కోడ్ ముద్రించి , దాని ద్వారానే అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ స్కూల్లో ముఖ్యంగా అధికారుల పిల్లల అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. యాజ మాన్యం స్కూలు



స్థలాన్ని ఒక ప్రదేశంలో చూపించి, మరి వేరే ఒక స్థలంలో అడ్మిషన్స్ తీసు కోవడం సరికాదని అన్నారు. దీనివల్ల ప్రజలు మోసపోయే పరిస్థితి ఉందన్నారు. అధికారులకు తెలియజేసిన కూడా ఎలాంటి స్పందన లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యేక చొరువా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు కర్రోల్ల నవీన్, చెప్యాల సంతోష్ , నాయకులు ఆంజనేయులు, రోహిత్, రాఘవ, మనిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజా సమస్యల పరిష్కారం,ప్రజలకు అండగా ఉండేందుకు పల్లే పల్లేకు సీపీఐ-ప్రజల వద్దకు సీపీఐ అంశంతో ప్రజా చైతన్య యాత్ర చేపట్టిందని..ఈ నెల 21న మండల కేంద్రానికి చేరుకోనున్న యాత్రకు మండల ప్రజలు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ విగ్రహం చౌరస్తా వద్ద సీపీఐ ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్, కరపత్రాలను సీపీఐ నాయకులు అవిష్కరించారు. సీపీఐ నాయకులు మహేశ్,ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూటకో పార్టీ మార్చే ప్రతాప్ రెడ్డి కూడా బీజేపీని విమర్శిస్తారా

నవతెలంగాణ-గజ్వేల్

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, నోరు అదుపులో పెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పూటకో పార్టీ ఊసరవెల్లిలాగా రంగులు మారుస్తూ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటావో ప్రతాప్ రెడ్డికి తెలియదని వారు పేర్కొన్నారు. పార్టీలు మారే ప్రతాప్ రెడ్డి బీజేపీని విమర్శిస్తే సహించేది లేదన్నారు. భారతీయ జనతా పార్టీ దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీలో ఉన్న ఉద్యమకారుడు మాజీ మంత్రి హుజురాబాద్ శాసనసభ్యుల్ని విమర్శించడం



సిగ్గుచేటన్నారు. ఒక వార్డ్ మెంబర్ స్థాయి గెలువని వంటేరు ప్రతాప్ రెడ్డి, ఈటెల రాజేందర్‌ను విమర్శించడమా అని అన్నారు. ఖబర్దార్ వంటేరు ప్రతాపరెడ్డి మరొకసారి బీజేపీని ఈటెల రాజేంద్రను విమర్శించినట్లయితే తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మొన్న శేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ మిరు దొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన నెరేండ్ల కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్యే



రఘునందన్ రావు ఆదేశానుసారం బీజేపీ మండల అధ్యక్షుడు దేవరాజు 50 కిలోల బియ్యం అందజేశాఉ. కార్యక్రమంలో సదానంద రెడ్డీ,గొల్ల రమేష్,నక్క రాములు, విజేందర్, బాలయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఖేడ్‌లో కొనసాగుతున్న వివోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-నారాయణఖేడ్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల కేంద్ర మైన ఖేడ్ లో మంగళవారం రెండో రోజు వీవోఏల నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వీవోఏలా అధ్యక్షులు ఏసు కార్యదర్శి రమేష్, హనుమారెడ్డి వారు మాట్లాడుతూ... వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.10 లక్షల సాధారణ భీమ, ఆరోగ్య బీమా, హార్హులైన వివో ఏ లకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ చేశారు.సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించబోమని హెచ్చరించారు. జిత్తు సుల్తానా, వీఓఏలందరూ పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశానికి తరలి వెళ్లిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్లీనరీ సమావేశాలకు సంగారెడ్డి జిల్లా మరియు సంగారెడ్డి పట్టణానికి చెందిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తరలి వెళ్లారు. తెలంగాణ ఆర్ట్ అండ్ కల్చర్ తరపున ఐడి కార్డులు, ఫోటోగ్రఫీ భవన్ ఏర్పాటు, చేస్తామని మరియు ఫోటోగ్రాఫర్లకు అవార్డులు రివార్డులు ఇస్తామని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ బయలుదేరిన వారిలో శ్రీనివాస్, ప్రభాకర్, నర్సింలు, సతీష్, రవి, రాకేష్, సురేష్, నరహరి, తదితరులు ఉన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-అమీన్‌పూర్

రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో.. బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలో మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, పోచారం కిష్టయ్య, నర్సింగరావు, ఖాజా, శివ, మాణిక్, తదితరులు పాల్గొన్నారు.

మంజీరా నదిలో మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మనూర్ మండల పరిధిలోని రాయిపల్లి గ్రామ శివారులో ఉన్న మంజీరా నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం అయినట్టు మనూర్ ఎస్సై లక్ష్మణ్ తెలిపారు. వంతెన సమీపంలో మహిళా మృతదేహం తేలియాడటాన్ని గమనించి.. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారన్నారు. దీంతో ఘట నా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతురాలి వయస్సు 30ఏండ్ల వరకు ఉంటుందన్నారు. ఎవరైనా గుర్తు పడితే స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై సూచించారు.

పేద కుటుంబానికి ఎంపీపీ సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని నల్తూరు గ్రామానికి చెందిన యాట అంజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ వెంటనే రూ.5000 సాయాన్ని మృతుని కుటుంబానికి అందజేసి.. ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఉప సర్పంచ్ నక్కిర్తి రమేష్,జిన్నారం మండలం ఎస్సి సెల్ అధ్యక్షుడు చంద్రయ్య ఉపాధ్యక్షులు లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు రాజు,కె ఎస్ జి యువసేన అధ్యక్షులు సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, నకీర్తి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పరిశ్రమలలో జరిగే ప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ-జోగిపేట

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం పరిశ్రమలయందు జరిగే అగ్ని ప్రమాదాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, గోడ పత్రికలను విడుదల చేయడం జరిగిందని జోగిపేట ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పరిశ్రమల యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ ఆంజనేయులు, డ్రైవర్ ఆపరేటర్ సతీష్ కుమార్,ఫైర్ మెన్ లు:విఠల్ ,అర్జున్, రాజేంద్ర ప్రసాద్, మాసనపల్లి ఆయిల్ మిల్లు కంపెనీ సూపర్వైజర్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి జెడ్పీటీసీ రూ.25000 విరాళం

నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండల్‌లోని ఇప్పేపల్లి గ్రామంలో గల భంగొందేశ్వర్ దేవాలయానికి జెడ్పీటీసీ పట్లోళ్ల అరుణ విజయమోహన్ రెడ్డి రూ.25000 విరాళాన్ని అందజేశారు. వారితోపాటు దేవయ్య, కృష్ణ, గుండప్ప, వెంకట్, బక్కయ్య, మొగుడంపల్లి వార్డు మెంబర్ వెంకట్ పాల్గొన్నారు.

59 జీవో పేరుతో రెవెన్యూ అధికారుల ఇబ్బందులు

నవతెలంగాణ-అమీన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 59 జీవో పేరుతో ప్రజలను రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 59 జీఓ ప్రకారం ఇండ్ల స్థలాలు ఇళ్లను క్రమబద్ధీకరణ చేసుకోకపోతే స్వాధీనం చేసుకుంటామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తక్కువకు స్థలం దొరుకుతుందంటూ ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకుంటే.. తీరా అధికారులు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి 59 జీవో పేరుతో ఇబ్బందులను పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. క్రమబద్ధీకరణ చేసుకొని ఇండ్లను కూల్చివేస్తామంటూ జెసిబిలను తీసుకొచ్చి ప్రజలను భయపెడుతున్నారని పలువురు వాపోయారు.

పాలిసెట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు 24 చివరి గడువు

నవతెలంగాణ-సంగారెడ్డి

పాలీసెట్ 2023 ప్రవేశ పరీక్ష ఆన్లైన్ దరఖాస్తులకు ఈనెల 24 గడువు అని సంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ కోర్సులతో డిప్లమా వ్యవసాయ ఉద్యాన పశు వైద్య డిప్లమా కోర్సులకు ప్రవేశ పరీక్ష మే 17న ఉంటుందన్నారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులతో పాటు ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు నిర్దిష్ట గడువు లోగా ఆన్లైన్ దరఖాస్తు చేయాలని కోరారు.

నిరసన తెలిపిన జేపీఎస్‌ఎఫ్‌లు

నవతెలంగాణ-మునిపల్లి

జూనియర్ పంచాయతీలను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విధులకు హాజరైన అనంతరం మండల కేంద్రమైన మునిపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా జేపీఎస్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజు, వీరేశం, ఆనంద్, మహేందర్, రాజ్ కుమార్, రవి, రమేష్, సరిత, సంతోష, వాణి, సునీత, షాజహాన్,నజీయా తదితరులు ఉన్నారు.

నిజాంపేట్ మండల కేంద్రంలో బూత్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన నిజాంపేటలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధుసూదనాచారి గ్రామాలలోని బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో స్థానిక అంగన్వాడి కార్యకర్తలు బూత్ కమిటీలోని ఓటర్ జాబితా సవరణను పకడిబందీగా సర్వేలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా మైగ్రేట్, చనిపోయినా, వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లి అక్కడే స్థిరపడిన వారిని గుర్తించి సరైన ఆధారాలతో వారి ఓట్లను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో అన్ని గ్రామాల బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

గురుకులాల్లో స్టడీ సర్కిళ్లను నడపాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్

తెలంగాణ గురుకుల సెక్రటరీ రోనాల్డ్ రోస్, తెలంగాణ గురుకుల ఓఎస్‌డి చంద్రకాంత్ రెడ్డిని కలసి సమ్మర్ సామ్రాయి మరియు గురుకులాల్లో క్రీడా కార్యక్రమాలను, స్టడీ సర్కిళ్లను నడపాలని స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం గోపాల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల పేరెంట్స్ కమిటీ, జనరల్ సెక్రెటరీ పులేందర్, ట్రెజరర్ రామాంజనేయులు, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

అదృశమైన వ్యక్తి శవమై తేలాడు

నవతెలంగాణ-న్యాల్‌కల్

13 రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి చివరికి శవమై తేలాడు. హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుంజేటి గ్రామానికి చెందిన భాస్కర్(56) మద్యానికి బానిసవ డంతో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురై గ్రామ శివారులో నీరు లేని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం గ్రామ శివారులో గల బావిలో మృతదేహం లభ్యమైంది.

జీఎస్‌ఎస్‌పి ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని జిఎస్‌ఎస్‌పి హెూమ్ నీడ్స్ ఆధ్వర్యంలో నిర్వాహకురాలు జిఎస్‌సిల రమేష్, జిఎస్ నందిత ఆధ్వర్యంలో స్థానిక మైనారిటీ సహెూదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని ముస్లిం మైనారిటీ పాత్రికేయులకు గతంలో మాదిరిగా జిఎస్ రమేష్ కూతురు నందిత బీఆర్ఎస్ నాయకురాలు జీఎస్సీల రమేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ తండ్రి వేసిన బాటలోనే తాము కొనసాగుతామని.. తమకు అన్ని వర్గాల వారు సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో శిలా రమేష్‌తో పాటు సరస్వతి రాజు తదితరులు పాల్గొన్నారు.

పేట మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎన్నికయ్యేనా?

- బీఆర్ఎస్ హైకమాండ్ తీరుపై దళితనేతల అసంతృప్తి
- మంత్రులను కలవాలని దళిత నేతల యత్నం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మార్కెట్ కమిటీ పాలకవర్గం ఖాళీ అయి దాదాపు రెండేండ్లకు పైగా కావస్తున్నా.. మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడంలో బీఆర్ఎస్ హైకమాండ్ తాత్సారం చేస్తున్నట్టు కనిపిస్తోంది. సదాశివపేట మార్కెట్ పాలకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కాగా కొండాపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ దళిత నాయకులు పదవి కోసం హైకమాండ్ వద్ద క్యూ కడుతున్నారు. అదేవిధంగా సదాశివపేట మండలానికి చెందిన దళిత నాయకులు సైతం తమకు పదవి కావాలని పార్టీ పెద్దలను కలిశారు. అయినా దళిత నాయకులకు ఇప్పటివరకు పాలకవర్గం ఎన్నిక చేయకుండా హై కమాండ్ పెద్దలు నిర్లక్ష్యం వహిస్తున్నారని బహిరంగంగా ఆరోపణలకు దిగుతున్నారు. కొంతమంది దళిత నాయకులు పదవి వస్తుందన్న ఎంతో ఆశతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించినా.. ఇప్పటివరకు పదవిని కేటాయించకపోవడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తే ఈ పాటికి పాలకవర్గం పదవీకాలం ముగిసి.. మరొకరికి అవకాశం వచ్చేదని పెదవి విరుస్తున్నారు. పార్టీ పెద్దలు పాలకవర్గం ఏర్పాటు చేయకుండా దళిత నాయకులను మోసం చేసేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది దళిత నాయకులు తమ అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పార్టీ పరిస్థితిపై దళిత నాయకులకు జరుగుతున్న అన్యాయంపై మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను కలవాలని పలువురు దళిత నేతలు సమావేశమయ్యారని విశ్వసనీయంగా తెలుస్తోంది. మంత్రులను కలిస్తేనే దళితులకు న్యాయం జరుగుతుందని కొండాపూర్‌కు చెందిన కొంతమంది దళిత నాయకులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పెద్దలు స్పందించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూడాలి మరీ.



రాజంపేట పోషాలు కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మల్లన్న జాతర నిర్వహిస్తున్న రాజంపేట పోషాలు కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. దేవాలయాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా నీలం మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆర్.నర్సింలు ముదిరాజ్, ఎన్.ఎం.ఆర్ యువసేన నాయకులు ఆర్ శ్రీకాంత్, ఎ.విజయ్, ఆర్.ప్రశాంత్, నిఖిల్, అరుణ్, సోను, అరుణ్, జేశ్వాంత్, సాయి రామ్, భాను, చెందు తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-అమీన్‌పూర్

సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో మున్సిపల్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన మస్జిద్ ఏ అమీనా అలంగీర్ మసీదును మంగళవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. మసీదు నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.50 లక్షల భారీ విరాళాన్ని అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడమే మానవుడి ప్రథమ లక్షణమన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో గుడులు, మసీదులు, చర్చిల నిర్మాణానికి సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామన్నారు. పరమత సహనానికి పటాన్చెరు నియోజకవర్గం ప్రతీకగా నిలుస్తోందన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం పరిష్కరించుకుని నిరుపేద ముస్లింలందరికి రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ కృష్ణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బాచేపల్లి మినీ గురుకులాన్ని సందర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి కాలువనికుంట గ్రామ పంచా యతీ పరిధిలోని మినీ గురుకుల పాఠశాలను కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి సందర్శించారు. అనంతరం గురుకుల పాఠశాలను హాస్టలను వంటశాలను కలియ తిరిగి చూశారు. గురుకుల పాఠశాలలోని డ్రయినేజీ పైప్ లైన్ ఫెయిల్ అయి సంపూ నుండి లేకేజి అవుతుండడంతో దుర్వాసన తరగతి గదుల్లోకి వస్తుండడంతో బాలికలకు వరండాలో పాఠాలు బోధించడాన్ని ఆయన పరిశీలించారు. హాస్టల్లో నీటి సమస్య ఉండడంతో.. వెంటనే ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో మాట్లాడి.. ఆయన సహకారంతో జడ్పీ నిధులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు.. అన్ని రకాల మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తు న్నదన్నారు. వారానికి ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని పాఠశాల ప్రిన్సిపల్‌కు సూచించారు. పాఠశాల, హాస్టల్ చుట్టూ బ్లీచింగ్ పౌడర్స్ స్ప్రే చేయించాలన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న రమేష్, ఎంపిటీసీ కిషన్ నాయక్, ప్రిన్సిపాల్ రజిత, అంజిరెడ్డి, వెంకన్న, భూమయ్య, కిషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్క్సనగర్‌లలో నీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



మార్క్సనగర్‌లో పూర్తిగా పాడైపోయిన బోర్‌లో కొత్త బోర్ వేయాలని.. బోర్ మోటార్లను రిపేర్ చేయాలని కోరుతూ సీపీఐ సంగారెడ్డి పట్టణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో కె. మహిపాల్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ.. మార్క్సనగర్‌లో రెండు బోర్లు చెడిపోయి ఆరు నెలలు గడుస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఒక బోరు పూర్తిగా చెడిపోయిందని.. కలెక్టర్ ఆదేశాల ప్రకారం నూతన బోరు వేయకూడదని సాకు చెబుతూ బోర్ వేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వచ్చే కొద్దిపాటి మంజీరా నీరు సరిపోక.. బోర్ నీరు లేక కాలనీ వాసులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. వీటితోపాటు మార్క్స నగర్‌లో రోడ్లు సరిగా లేవని.. డ్రైనేజీ సరిగ్గా లేకపోవంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నార్నఇ ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ మున్సిపల్ యంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం ఎవరైనా మరణిస్తే కూడా నీళ్లు లేని దుస్థితి ఉన్నదని వాపోయారు. కలెక్టర్ స్పందించి మార్క్స నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు పన్యాల వజీర్ బేగ్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బి. అనురాధ, పట్టణ సమితి సభ్యులు హమీద్, కరుణాకర్, కృష్ణ, పావని, రజియా, నిర్మల, పోచమ్మ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి, రెవెన్యూ, అంగన్వాడీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ కుమార్ ఆధ్వర్యంలో సీపీఆర్ ట్రెనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో యువకులు ఎక్కువగా గుండెజబ్బుతో హఠాన్మరణం చెందుతున్నారన్నారు. అలాంటి వారికి సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని.. అందుకోసమే ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హఠాత్తుగా కాళ్లు తిమ్మిర్లు రావడం, ఛాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాల ద్వారా స్పృహ కోల్పోతే.. ముక్కు దగ్గర పల్స్, చేతినాడి చెక్ చేయాలన్నారు. ఎవరైనా భోజనం చేసే సమయంలో స్పృహ కోల్పోతే వారి గొంతు ముక్కు చెక్ చేయాలన్నారు. పల్స్ ఆగిపోతే మొదట వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించాలన్నారు. స్పృహ కోల్పోయిన వ్యక్తి ఛాతి మధ్యలో ఎడమ చేతితో బ్లాక్ చేసి ఒక్క నిమిషానికి సుమారు 120 సార్లు గట్టిగా ప్రెస్ చేయాన్నారు. అనంతరం దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ఎస్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్ సుగుణ, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్ జ్ఞాన్ దేవ్, ఎంపిహెచ్ఎ తారా సింగ్, ఏఎన్ఎంలు, కార్యకర్తలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో నందీశ్వర్ గౌడ్ పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మధిర గ్రామమైన పెద్దమ్మగూడెంలో గల కోమటి పెరుమాండ్లు హనుమాన్ దేవాలయంలో మంగళవారం స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి పటాన్‌చెరు మాజీ శాసనసభ్యులు, బీజేపీ నందీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. పెద్దమ్మ గూడెం గ్రామస్తుల కోరిక మేరకు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ సహాయంతో దేవాలయానికి సంబంధించిన స్లాబ్ ను వేయించడం జరిగిందంటూ ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన నందీశ్వర్ గౌడ్ ఆలయానికి సంబం ధించిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాపరెడ్డి, జిన్నారం బీజేపీ మండలాధ్యక్షుడు వంగేటి రాజిరెడ్డి, సులక్పల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కొత్త కాపు జగన్ రెడ్డి, స్థానిక బీజేపీ నేతలు ఎల్లన్న గారి వెంకటేశం, పూలపల్లి మహేష్,సుధాకర్,శ్రీనివాస్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి ఉద్యోగుల దీక్షకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరవధిక సమ్మె ఐకెపి వివోఏ వర్కర్ల దీక్షకు సంఘీభావం తెలిపిన రాష్ట్ర బిజెపి మాజీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండును నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి సెర్ప్ ద్వారా ఉద్యోగ ఐడీలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నిరంతరం పని ఒత్తిడి వల్ల వారికి ఏమైనా అయితే ఆరోగ్య భీమా మరియు వ్యక్తిగత భీమా ఏర్పాటు చేయాలని కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు అందజేయాలని ఈ వేతనాలు కూడా గ్రామ సంఘంతో సంబంధం లేకుండా నేరుగా వారికి అందేదట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఓఏ వర్కర్లు మాధవి, వినయ, విజయలక్ష్మి, కల్పన, లక్ష్మి మరియు సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోచా మాజీ ఉపాధ్యక్షులు కిష్టన్న, కానుకుంట ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి, జనరల్ సెక్రెటరీ వేణు, రాఘవరెడ్డి, రాంరెడ్డి, ఉదయ్, శ్రీనివాసు, వీరేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు..

విద్యా వాలంటీర్లకు ఎన్‌ఎంఆర్ సాయం

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల పరిధిలోని కొడకంచి గ్రామంలో విద్యా వాలంటీర్లుగా పనిచేస్తున్న ఇద్దరు వీవీలకు బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చిట్కుల్ గ్రామపంచాయతీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ తన సొంత నిధులతో పదివేల సాయాన్ని మంగళవారం అందించారు. జిన్నారం మండల కొడకంచి గ్రామపంచాయతీ పరిధిలోని పుట్టగూడ ప్రాథమిక పాఠశాలలో వివిలుగా పనిచేస్తున్న ఇద్దరు విద్యా వాలంటీర్లకు 2022-23 విద్యా సంవత్సరం సంబంధించి మార్చి నెల గౌరవ వేతనం కిందట ఈ సాయాన్ని అందించినట్లు ఎన్ఎమ్ఆర్ యువసేన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకంచి ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధులు మస్కూరి భిక్షపతి, మాచునూరి వెంకటేష్, మెండే నర్సింలు, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. గౌరవ వేతనం కింద సాయం అందించిన ందుకు విద్యా వాలంటీర్లు ఎన్ఎంఆర్ యువసేన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం

పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ అన్నారు. పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు డివిజన్లోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో కార్పొరేటర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కాలనీవాసుల తో సమావేశం నిర్వహించి కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పైనుండి ప్రమాదకరంగా ఉన్న 11కేవీ వైర్ల తొలగింపు, మిగిలి ఉన్న సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సమస్య, సానిటేషన్ సమస్య, విద్యుత్ దీపాల అమర్చుట, నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వంటి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జగన్నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాధవరెడ్డి, కోశాధికారి వాసుదేవ్ నాయకులు కుమార్ గౌడ్, రాజిరెడ్డి, రమేష్, మల్లేష్, సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మైనారిటీ సోదరుల ఇఫ్తార్ విందులో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాణిక్ రావు థాక్రె, ఏఐసీసీ ఇంచార్జి కర్యదర్శిలు నదిమ్ జావీద్, రోహిత్ చౌదరి, మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొన్నాల లక్ష్మయ్య, హన్మంత్ రావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, గాలి అనిల్.కూసుమ్ కుమార్, ఫహీమ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి.. ఇఫ్తార్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటీరియర్ డెవలపర్స్ ప్రారంభోత్సవంలో కౌన్సిలర్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్ లో ఏర్పాటు చేసిన సంయుక్త ఇంటీరియర్ డెవలపర్స్ పరిశ్రమను సినీనటి కీర్తి సురేష్ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అభిరుచుల మేరకు నాణ్యమైన ఉత్పత్తులను చేపడుతూ వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త మార్బులర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు, స్థానిక మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పొలంపల్లి గ్రామం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎల్లా గౌడ్ తమ్ముడు సతీష్ గౌడ్ ఆదివారం రాత్రి యాక్సిడెంట్ ఘటనలో మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వాసురెడ్డి అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకొని పరామర్శించారు. ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తాడెం వెంగళరావు, సర్పంచ్ నిర్మల సత్యం, ఇబ్రహీంపూర్ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ తనిషా, గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధ రాములు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీటిసి నత్తి లావణ్య ముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ప్రజల సంక్షేమం కోసం వారి కంటి సమస్యలను తీర్చాలనే లక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకావాలని కాళ్ళకల్ ఎంపీటీసి నత్తి లావణ్య మల్లేష్ ముదిరాజ్ సూచించారు. మండలంలోని కాళ్ళకల్‌లో గత గురువారం నుంచి ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం మూడు రోజులుగా కొనసాగుతుంది. మంగళవారం ఎంపీటీసి కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంటి పరీక్షలు చేసి అద్దాలను అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విదంగా నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఆదుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి సమస్యల నుంచి కాపాడుకోవాలని ఎంపీటిసి నత్తి లావణ్య మల్లేష్ ముదిరాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శంకర్‌గౌడ్‌తో పాటు వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

దళిత రిపోర్టర్‌పై దాడి చేయడం అమానుషం



జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ్

నవతెలంగాణ-నిజాంపేట

ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిచి సమాచారాన్ని సేకరిస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సమాచారాన్ని అందిస్తున్న రిపోర్టర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరు సంజీవ్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల నవ తెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్యపై తిప్పనుగుల్లా గ్రామానికి చెందిన కొందరు దుండగులు అకారణంగా దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత రిపోర్టర్లకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని , దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయనట్లయితే దాడులను ప్రభుత్వమే చేయిస్తుందేమోననే అనుమానాలకు తావిస్తుందన్నారు. కేసులు నమోదు చేయని యెడల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు

బాధితుని కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ-మిరు దొడ్డి

అక్బరుపేట-భూంపల్లి మండలంలోని చౌధర్ పల్లి గ్రామ సర్పంచ్ కుమార్ అమ్మ గుండమ్మ మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు గండమ్మ ఆత్మకు శాంతిచేకూరాలని నాయకులు ప్రార్థించారు. వీరితో జిల్లా నాయకులు ర్యాకం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు బైక్ మెకానిక్‌లో ఉచిత శిక్షణ

ఏపీఎం పెంటాగౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగ యువకులకు ఉపాది కల్పనకై ఉచితంగా బైక్ మెకానిక్‌లో నెల రోజుల పాటు ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాది శిక్షణా సంస్థ ద్వార శిక్షణ ఇవ్వనున్నట్టు మండల ఐకెపి ఏపీఎం పెంటాగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాలకై ఎదరుచూస్తున్న నిరుద్యోగ యువకులు బైక్ మెకానిక్ ద్వార ఉపాధిని పొందాలని సూచించారు. మే 2 నుంచి మే 31 వరకు మెకానిక్‌లో శిక్షణ ఉంటుందన్నారు. బైక్ మెకానిజంలో పది సంవత్సరాలలో నేర్చుకోవాల్సి మెకానిజాన్ని కేవలం నెల రోజుల్లో నేర్పించడం జరుగుతుందన్నారు. ఎస్‌బీఐ గ్రామీణ ఉపాది శిక్షణ సంస్థ ద్వార ఇచ్చే శిక్షణ సంగారెడ్డిలో ఉంటుందని మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువకులు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వరకు వయస్సు కలిగి ఉండాలని అభ్యర్థులకు ఉచిత భోజన వసతితో పాటు యూనిఫాం ఇస్తారని శిక్షణ అనంతరం సర్టిఫికేట్‌ను కూడా ఇవ్వనున్నట్టు ఎస్‌బిఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ తెలిపారన్నారు. అభ్యర్థులు రేషన్ కార్డు జిరాక్స్, ఆదార్ కార్డ్ జిరాక్స్, పదవ తరగతి మెమో జిరాక్స్, పదవ తరగతి చదవని వారు కూడా మెకానిజాన్ని నేర్చుకోవచ్చని, నాలుగు ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో ఈ నెల 29 లోగా దరఖాస్తు చేసుకోవాలని పెంటాగౌడ్ సూచించారు. పూర్తి వివరాలకై 9490103390, 9490129839 నంబర్‌కు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించాలని పెంటాగౌడ్ సూచించారు.

హరితహారంలో నాటడానికి 22 లక్షల మొక్కలు సిద్ధం

డీఆర్‌డీఓ శ్రీనివాస్

నవతెలంగాణ-వెల్దుర్తి

రాబోయే హరితహారంలో భాగంగా మొక్కలు నాటడానికి 22 లక్షల మొక్కలు సిద్ధం చేస్తున్నామని మెదక్ డీఆర్‌డీఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో ఎద్దులపల్లి ఉప్పలింగాపూర్ హకీంపేట్ మాసాయిపేట్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన నర్సరీలను ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఈజీఎస్ ఏపిఓ రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ శ్రీనివాస్ మాట్లాడారు జిల్లా వ్యాప్తంగా 469 గ్రామ పంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. న్యూరోజి కింద 52 లక్షల మొక్కలు పెంచుతున్నామన్నారు. కన్వెన్షన్ మెయింటెనెన్స్ కింద 22 లక్షల మొక్కలు జిల్లావ్యాప్తంగా రాబోయే హరిత హారం కార్యక్రమంలో భాగంగా నాటడానికి సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సరీలను ఎప్పటికప్పుడు పరిశీలించి ఎండిపోకుండా తగు సూచనలను జాగ్రత్తగా ఇవ్వడం జరుగుతుంద న్నారు. ప్రతి నర్సరీలో వెదురు టెక్మో వంటి మొక్కల తోపాటు సహజ సిద్ధంగా దొరికే చింత మర్రి వేప వంటి విత్తనాలు ఏర్పాటు చేసి మొక్కలను పెంచే విధంగా చూడాలన్నారు. నర్సరీలో మొక్కలు చనిపోకుండా న్యూరేజీ ఏర్పాటు చేయాలన్నారు. కన్వెన్షన్ మెయింట నెన్స్ బ్యాగులను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాబోయే హరితర హర కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ స్థలాల్లో రోడ్డుకి ఇరువైపులా మొక్కలు



నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవడానికి రక్షణ గార్డులను ఏర్పాటు చేసుకొని కాపాడవలసిన బాధ్యత ఈజీఎస్ సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు లింగాపూర్ ఏదులపల్లి ఆయా గ్రామాల సర్పంచులు ఉన్నారు.

ప్రజా ప్రతినిధులు గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిజాంపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏసీతో కూడిన బస్టాండ్ నమూనా పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి నిజాంపేట అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో బస్టాండు లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా నాయకులు పట్టించుకున్న వారే లేరన్నారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు మండల అభివృద్ధికి సహకరిస్తే నిజాంపేట ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. కానీ కొందరి రాజకీయాల వల్ల నిజాంపేట అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. దీని గ్రామ ప్రజలు గమనించాలని. గ్రామంలో



ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ముఖ్యంగా పాత బస్టాండ్ నుంచి గాంధీ విగ్రహం వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించి నెల రోజులు గడిచినా ఇప్పటి వరకు పనులు ప్రారంభించక పోవడం బాధాకరమన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జాల పోశయ్య, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, బొప్పాపురం రాజు గౌడ్, గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు
హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు సెంటర్ల ఏర్పాటు చేపట్టామన్నారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మార్కెట్



కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగా, అక్కన్నపేట ఎంపీపీ మాలోతి లక్ష్మి బీలు నాయక్, బిఆర్ఎస్ హుస్నాబాద్ మండలాధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు..

కుల మతాలకతీతంగా కలిసి నడుద్దాం

దొమ్మాట సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో సోమవారం రాత్రి ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకుని ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాట సర్పంచ్ కొమ్మెర పూజిత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు అండగా, వెన్నుదన్నుగా కేసీఆర్ ప్రభుత్వం నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని మతాల వారికి రక్షణ కల్పిస్తూ వారి హక్కులను కాపాడుతూ ఎవరికి ఇబ్బందులు లేకుండా పాలన అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ప్రజలు రాబోయే రోజుల్లో వారి హక్కులను కాపాడే బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి శెకర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ రహీమోద్దిన్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల కోఆప్షన్ హైమద్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్, ఏఎంసీ డైరెక్టర్ నర్ర సత్యం, నాయకులు ఇప్ప దయాకర్, జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రావు, గంగాదరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి-ధనలక్ష్మి వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో మున్సిపల్ గోషాలలో గోసేవ, పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం, వేములవాడ కమాన్ వద్ద పెట్రోల్ పంపు వద్ద సిద్దిపేట టూ టౌన్ సిఐ రవికుమార్‌తో చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్, వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి



హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి బూరుగు వేణుగోపాల్,తిమిశెట్టి విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, గంప ధనలక్ష్మి, మర్యాల వాణి, గంప సాయి పవన్, ఇల్లెందుల నాగేందర్, కాస్నగొట్టు నాగరాజు, కొర్తివాడ శ్రీనివాస్, గరిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఉదయ్‌కుమార్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ పంచాయత్ రాజ్ ఉద్యోగుల తూప్రాన్ యూనిట్ అధ్యక్షులుగా చేగుంట ఎంపీపీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విదులు నిర్వహిస్తున్న జి.విజయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు టీఎన్‌జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తూప్రాన్ యూనిట్ పంచాయత్ రాజ్ ఎన్నికలను జిల్లా అధ్యక్షుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో తూప్రాన్ యూనిట్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శుభశ్రీ (సీనియర్ అసిస్టెంట్ తూప్రాన్), వెంకటేశం (జూనియర్ అసిస్టెంట్ వెల్దుర్థి), ప్రదాన కార్యదర్శిగా శైలెందర్‌రెడ్డి (సీనియర్ అసిస్టెంట్ వెల్దుర్థి), జాయింట్ సెక్రటరిగా సాయినాథ్‌రెడ్డి (జూనియర్ అసిస్టెంట్ జడ్‌పీహెచ్‌ఎస్ తూప్రాన్), కోషాధికారిగా శ్రీశైలం (సీనియర్ అసిస్టెంట్ ఎంపీపీ కార్యాలయం చేగుంట), ఆర్గనైజింగ్ సెక్రటరిగా రాజ్‌కుమార్ (జూనియర్ అసిస్టెంట్ జడ్‌పీహెచ్‌ఎస్ మనోహరాబాద్)సభ్యులుగా లతీఫ్ షరీఫ్ (ఆర్‌పి జడ్‌పీహెచ్‌ఎస్ వడియారం), మల్లేషం (జూనియర్ అసిస్టెంట్ ఎంపీపీ కార్యాలయం మనోహరాబాద్) శ్రుతి (జూనియర్ అసిస్టెంట్ జడ్‌పీహెచ్‌ఎస్ చేగుంట)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులతో పాటు ప్రదాన కార్యదర్శి మాధవచారి, కోషాధికారి చంద్రశేఖర్‌లు హజరైనట్టు తెలిపారు. ఇందులో తూప్రాన్ టీఎన్‌జీవో పరిధిలోని చేగుంట, వడియారం, వెల్దుర్థి, తూప్రాన్ మండలాల నుండి హజరైనట్టు తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-అక్కన్నపేట

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల ఆరాధన మహోత్సవ వాల్ పోస్టర్లను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అక్కన్నపేట మండలంలో మంగళవారం ఆవిష్కరించారు. కేశవాపూర్ గ్రామంలోని రామస్వామి గుట్టపైన కొలువై ఉన్న భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాని జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈ నెల 30న ఆదివారం, వైశాఖ శుద్ధదశమిని పురస్కరించుకొని 'వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన' మహోత్సవం నిర్వహిస్తున్న నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలు ఎమ్మెల్యే సతీశ్ కుమార్ ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికను శ్రీ వీరబ్రహ్మంగారి ఆలయ వ్యవస్థాపకులు ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కందారపు రమేశాచార్యులు ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌కు అందజేసి శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు లక్ష్మీబీలునాయక్, అక్కన్నపేట తహశీల్దార్ సంజీవ్ కుమార్, జెడ్పిటీసీ భూక్య మంగ శ్రీనివాస్, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు రాయిరెడ్డి రాజారెడ్డి, మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు అక్కన్నపేట ఎంపీటీసీ పెసరు సాంబరాజు,అక్కన్నపేట సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బొమ్మగాని రాజేశం,అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, జర్నలిస్ట్ పొడిశెట్టి కుమారస్వామి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు ఎడబోయిన తిరుపతిరెడ్డి, కాసర్ల అశోక్ బాబు వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులున్నారు.

కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

నవతెలంగాణ-అక్కన్నపేట

పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలతో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా దూసుకుపోతుందన్నారు. ఇప్పటి వరకు మండలంలో 1578 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.10.56 కోట్లు అందించామన్నారు. అలాగే 30 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.8.90 లక్షల చెక్కులను అందజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ప్రతి ఆడపిల్లకు మేనమామలా కల్యాణ లక్ష్మి అందజేస్తున్నారని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలో నీటి సమస్యలు తీరాయని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం 71 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, స్థానిక ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జడ్పిటిసి భూక్యమంగా



శ్రీనివాస్, తహసిల్దార్ సంజీవ్ కుమార్, మాజీ ఏఎంసీ మార్కెట్ చైర్మన్లు కాసర్ల అశోక్ బాబు, ఎడబోయిన తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, స్థానిక సర్పంచ్ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు లింగాల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేశం, అశోక్ రెడ్డి సర్పంచులు, గద్దల రమేష్, మార్క తిరుపతి,రవీందర్ నాయక్, రాజు నాయక్, బీఆర్ఎస్ నాయకులు కత్తుల శంకర్, యాస శ్రీనివాస్, చిట్యాల సంపత్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపదను రక్షించుకోవాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మన దేశ వారసత్వ సంపదను రక్షించుకోవాలని బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్, చరిత్రకారులు ఎస్. గణపతిరావు అన్నారు. మంగళవారం కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు నిర్మించిన అనేక చారిత్రక కట్టడాలు, శాసనాలు, రాతప్రతులు మన దేశ వారసత్వ సంపదన్నారు. వాటిని జాగ్రత్తగా కాపాడి మన భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎన్నో విలువైన రాతప్రతులు, చార్మినార్, గోల్కొండ కిలా, మక్కామసీద్, శాసనాల వంటివి ఎన్నో ఉన్నాయని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ కోణంలో ప్రతి విద్యార్థి "మన ఊరు మన చరిత్ర"లో భాగంగా ఎవరి ఊరు చరిత్రను వారే తెలుసుకొని రికార్డు చేయాలని చెప్పారు. "మన ఊరు మన చరిత్ర" ఆయా గ్రామాల్లో ఉన్న చారిత్రక కట్టడాలను, వారసత్వ సంపదను అధ్యయనం చేసి మంచి విశ్వసనీయ గ్రామ చరిత్రను రాయాలన్నారు. ప్రతి గ్రామం చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వారసత్వాన్ని ఆధారాలతో రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మన ఊరు



మన చరిత్ర కోఆర్డినెటర్లు డా. ఎస్. రమేష్ బాబు, వై రామచంద్రం , మార్కండేయ, డా. కవిత, డా. పెద్దిరాజు, లెఫ్టినెంట్ డా. ఎం. భవాని, జి. విజయ భాస్కర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం. బాలరాజు, తెలుగు అధ్యాపకులు రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించండి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

మతతత్వ పార్టీ బిజెపిని గద్దె దించాలని, దేశాన్ని రక్షించుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి గజ్వేల్ పట్టణానికి పల్లె పల్లెకు సీపీఐ, ప్రజల వద్దకు సిపిఐ అనే ప్రజా చైతన్య యాత్ర గజ్వేల్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గజ్వేల్ సభలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలపై భారాలు మోపుతూ మతతత్వాన్ని రెచ్చగొడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలపై రెండు రకాలుగా దాడులు జరుగుతున్నాయని ఇందులో ఒకటి ఆర్ఎస్ఎస్ భావజాలం మత విదేశాలను రెచ్చగొడుతూ మైనార్టీలు దళితులను అణచివేస్తుందన్నారు. మరోవైపు నయా సరళీకృత ఆర్థిక విధానాలు సెలవేగంగా అమలుపరుస్తూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థ నుండి దేశాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థకు మార్చేస్తున్నారు అన్నారు. 2014లో మోడీ అధికారం చేపట్టిన తర్వాత కుబేరుల జాబితాలో 609 వ స్థానంలో ఉన్న ఆదాని రెండో స్థానానికి చేరినట్లు ఆయన చెప్పారు. ఇది బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ఊతమని ఆయన అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ రూపొందించిన



రాజ్యాంగాన్ని దేశ ఆర్థిక సామాజిక స్వేచ్ఛ పౌరుల హక్కులను రక్షణ కల్పిస్తూ పాలకులు దుష్ట ఆలోచన వల్ల అసలుకే ముప్పు ఏర్పడుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరగటం లేదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సిపిఐ కార్యదర్శి మంద పవన్, సిపిఐ నాయకులు శివలింగ కృష్ణ, సదానందం, మహిళా రాష్ట్ర నాయకులు పద్మ, లక్ష్మి, మల్లక్క, గజ్వేల్ నాయకులు చింత శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మణికంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీకి నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-అక్కన్నపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ షెడ్లను ఎంతో అట్టహాసంగా నిర్మించామని అక్కన్నపేట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొమ్మ గాని రాజేశం అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎంతో ఖర్చు పెట్టి గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మాకు బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కనీసం హరిత హారం మొక్కలకు నీళ్లు పట్టి కలుపు తీయడానికి గ్రామపంచాయతీలో ఎలాంటి నిధులు లేక మొక్కలు ఎండిపోతున్నాయని అన్నారు. గత పది రోజుల నుంచి హరిత సైనికులకు ఎన్ఆర్ఈజీఎస్ మాస్టర్ రావడంలేదని పై అధికారులు ఆలోచన చేసి ఫీల్డ్ అసిస్టెంట్లకు మాస్టారు వచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సర్పంచుల కాలపరిమితి ముగియబోతున్న తరుణంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు తొందరగా చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవ తెలంగాణ రాయపోల్



తెలంగాణ సర్కార్ దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని దళితుల అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రామచంద్రం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రతిపక్షాలు నిలదీసేదాకా ప్రభుత్వానికి గుర్తుకొస్తలేదన్నారు. 2018 ఎన్నికల హామీలలో దళితులకు 100 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అని చెప్పి ఓట్లు వేయించుకున్నారు.నాలుగున్నర సంవత్సరాల తర్వాత సీఎం కెసిఆర్ కి గుర్తుకొచ్చింది. అది కూడా ప్రతిపక్షాలు ప్రశ్నిస్తేనే. గత రెండు నెలల నుండి మన డబ్బులు రిటర్న్ ఇస్తున్నాడు. సీఎం కెసిఆర్ కు నిజంగా దళితులపైన చిత్తశుద్ధి ఉంటే హామీ ఇచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు దళితులు కట్టిన విద్యుత్ బిల్లుల డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, దళితులకు ఇండ్లు, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను అన్నారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం హైదరాబాదులో పెట్టడమే కాదు ఆయన ఆలోచన విధానాన్ని ఆచరించాలన్నారు.

పోలీసు, రెవెన్యూ సిబ్బందికి సీపీఆర్ అవగాహన



నవతెలంగాణ-తొగుట : వయసు కు సంబంధం లేకుండా హార్ట్ హెటాక్ వస్తున్నాయని డాక్టర్ రాధకిషన్ అన్నారు. తొగుట పిహెచ్సి లో పిలిసు, రెవిన్యూ అధికారులకు అవ గాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాధ కిషన్ మాట్లాడుతూ కార్డియక్ట్ గుండె పోటు వల్ల శరీర భాగాలకు రక్త ప్రసరణ ఆగిపోతుందని తెలి పారు.సీపీఆర్ చేయడం వల్ల రక్త ప్రసరణ తిరిగి ప్రారంబమవుతుందని తెలి పారు.దీని ద్వారా రోగి స్పృహలోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపా రు.గుండె పని తీరు మెరుగుపడి తిరిగి ప్రారంభ మవుతుందని తెలిపారు. గుండె పని తీరు వల్ల అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు సీపీఆర్ చేయ డం ద్వారా వారిని కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయెస్ఐ రాంరెడ్డి,తహశీల్దార్ ము హమ్మద్ జహీర్, పోలీస్,రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

17 వ వార్డులో 20న ఉచిత డెంటల్ క్యాంపు



నవతెలంగాణ జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ఎమ్మెన్నార్ ఆసుపత్రి, డెంటల్ కాలేజ్ హాస్పిటల్ సౌజన్యంతో 17 వ వార్డు పరిధి తూర్పు గౌని ముదిరాజ్ సంఘం లో ఈనెల 20న బుధవారం ఉదయం 10 ఉచిత డెంటల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు అవార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు తెలిపారు. మంగళవారం ఆయనలో తెలియజేశారు. వార్డు పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. క్యాంపులో అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇస్తారని ఆయన తెలిపారు. డెంటల్ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు



నవతెలంగాణ-నంగునూరు

వయసుతో సంబంధం లేకుండా వ్యక్తులకు హార్ట్ ఎటాక్ లు వస్తుండడం ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతుండడంతో రాజగోపాల్ పేట,గట్ల మాల్యాల పీహెచ్సీ ఆధ్వర్యంలో వైద్యులు పోలీస్, రెవెన్యూ ,వైద్య,సిబ్బందికి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్రా, డాక్టర్ అంజలి రెడ్డి లు మాట్లాడుతూ కార్డియాక్ అరెస్ట్ లేదా గుండెపోటువల్ల శరీర భాగాలకు రక్త సరఫరా ఆగిపోతుందని, సీపీఆర్ చేయడం వల్ల రక్త సరఫరా తిరిగి ప్రారంభమై మెదడుగకు అందుతుందన్నారు. దీని ద్వారా రోగి స్పృహలోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. గుండెపనితీరు అకస్మాత్తుగా ఆగిపోయినపుడు సీపీఆర్ చేయడం ద్వారా వారిని కాపాడవచ్చన్నారు. అంతకుముందు రాజగోపాలపేట పోలీస్ స్టేషన్లో పోలీసులకు సీపీఆర్ పై డాక్టర్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ ,ఎంపీటీసీలు కోల సునీత, బెదురు తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వైద్య ,రెవెన్యూ , పంచాయతీరాజ్ సిబ్బంది,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు వరంగా కంటి వెలుగు



నవ తెలంగాణ - దౌల్తాబాద్

కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరంగా మారిందని గాజులపల్లి సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలో గాజులపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలోఎంపిటిసి గన్నమనేని లక్ష్మి మోహన్ రావు , ఉప సర్పంచ్ బాసంగారి నర్సవ్వ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని ప్రవీన్, పంజ మల్లేశం,మారు పాక యాదమ్మ కనకయ్య, పంచాయతీ కార్యదర్శి హంసకేతన్, ఆశ వర్క్, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ స్టాఫ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హెూటల్ భోజనంతో అనేక రోగాలు

పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఖాదర్ వలీ



నవతెలంగాణ-కౌడిపల్లి

ప్రస్తుత కాలంలో మనుషులంతా హెూటల్ భోజనానికి అలవాటు పడి అనేక రోగాల బారిన పడుతున్నారని కృషి రత్న స్వతంత్ర శాస్త్రవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఖాదర్ వలీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తునికిలోని డాక్టర్ రామానాయుడు విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సిరిధాన్యాలపై అగ్రికల్చర్ విద్యార్థులకు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, రామానాయుడు విజ్ఞానజ్యోతి కాలేజీ డైరెక్టర్ అర్జున్ రావు సిబ్బంది జగదీష్ పాల్గొన్నారు.

పల్లె పల్లెలో పండుగలా గులాబీ జెండా ఎగరవేయాలి

25 న నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశాలు
టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి హరీశ్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

పార్టీ అధ్యక్షుడు , సీఎం కేసీఆర్ ఆదేశాలకు నియోజకవర్గ కేంద్రాల్లో 25న బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో నియోజకవర్గ స్థాయి పార్టీ ప్లీనరీ సమాశాలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని మంత్రి హరీశ్ రావు జిల్లా ప్రజాప్రతినిధులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీఎం కేసీఆర్ నాయకత్వం లో 22 ఏళ్ళ పార్టీ ఆవిర్భావం , 9 ఏళ్ల ప్రగతి ప్రస్థానం నేడు దేశానికె ఆదర్శంగా నిలుస్తున్నదని, దేశము లో గుణాత్మక మార్పు తెచ్చేలా ఇప్పటి కె వివిధ రాష్ట్రాల నుండి బి ఆర్ ఎస్ పార్టీ కి ఆదరణ, మద్దతు వస్తుందన్నారు. నాడు పార్టీ ఆవిర్భావం చేసి అనతి కాలం లోనే దేశము లో ఏ ప్రభుత్వం చేయని ఎన్నో సంక్షేమ పథకాలు, ఈరోజు ప్రజలకు అందిస్తున్నామని. పేద ప్రజలకు , రైతులకు చేస్తున్న పథకాలు గొప్పవి అని, కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి అవసరమని, దేశ ప్రజలు నేడు కోరుకుంటున్నారని చెప్పారు. ఆ దిశగా నే జాతీయ పార్టీ గా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం చెసుకున్నామని, 22 ఏళ్ళ ప్రాంతీయ పార్టీ నేడు జాతీయ పార్టీ గా ఆవిర్భావ వేడుకలు జరుపుకో బోతున్నామని అన్నారు. ఈ నెల 25 న ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో 3వేల మందితో నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశాలు నిర్వహించాలన్నారు. మూడు జిల్లాలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే లు సమన్వయం తో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పదవులు ఉన్న వారు, సీనియర్ నాయకులు పాల్గొనేల పిలవాలన్నారు. అట్టహాసంగా , ఆత్మీయంగా ఆడంబరంగ ప్లీనరీ వేడుకలు నిర్వహించాలని మంత్రి సూచించారు. అదే రోజు ఉదయం ప్రతి గ్రామంలో , పట్టణం లోని ప్రతి వార్డుల్లో పార్టీ జెండాఎగురవేయాలని చెప్పారు. నియోజకవర్గ ప్లీనరీ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకొవాలన్నారు. 22 ఏళ్ల పోరాటం... 9ఏళ్ల ప్రగతి పై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉంది అని, కార్యకర్తల ఆత్మీయ వేడుక ఈ ప్లీనరీ అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే లు, ఎంపీలు లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక విలువలను పెంపొందించే దిశగా రచనలు సాగించాలి

ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట

సామాజిక విలువల్ని పెంపొందించే దిశగా కవులు, రచయితలు తమ రచనలను కొనసాగించాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు. కూర రఘోత్తంరెడ్డి సూచించారు. శివానుభవమండపంలో జరిగిన సాహిత్యసభలో ప్రముఖ కవి, రచయిత కొండి మల్లారెడ్డి రచించిన"ఇప్పుడొక ఊరుకావాలి" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవీయ విలువలు అడుగంటిపోతూ, తల్లిలాంటి పల్లె నిలువునా కొల్లగొట్టబడుతుందని, పల్లె పట్టణీకరణ చెందుతున్న క్రమంలో, వనరులు తరలింపబడుతూ, విధ్వంసం యదేచ్ఛగా సాగుతుందని, యాంత్రికత, కృతిమత్వంతో నిస్సారంగా మిగిలిపోతూ, తన సహజత్వాన్ని కోల్పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కొమురవెల్లి అంజయ్య, వంగరనరసింహారెడ్డి, మహమూద్ పాషా, గాలిరెడ్డి, పప్పుల రాజిరెడ్డి, ఉప్పలపద్మ, స్రవంతి మహిపాల్, పిడిశెట్టిరాజు, మహెందర్, కరుణాకర్, యేసురాజు, శ్రీకాంత్, వీరేశ్, రాంరెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఫ్రాన్సిస్, రజిత, సత్యనారాయణరెడ్డి, స్వామి, యెడ్లలక్ష్మి, సుధాకర్, కిషన్, సురెందర్, శ్రీనివాస్, రాజు, సంతోష్, కవులు, రచయితలు, సాహిత్యాభిలాషులు పాల్గొన్నారు.



ఆడపిల్లలకు అండగా కల్యాణలక్ష్మి

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఆడపిల్లల వివాహానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం అండగా నిలుస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో 19 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. 26మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా 8లక్షల 65 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు కళ్యాణలక్ష్మి రూపంలో 1531మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీ మానస, జెడ్పిటిసి భూక్య మంగ, సర్పంచ్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



నవ తెలంగాణ- గజ్వేల్

దళిత సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధువుతో వారి కుటుంబాల్లో వెలుగు తెస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో దళిత అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఈ ప్రభుత్వం కూడా దళితులను పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఈనెల 21న ఎస్సీ ఫంక్షన్ హాల్ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీద ప్రారంభోత్సవం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్యూరి రాములు, కిష్టయ్య,మన్నే కృష్ణ, గజ్వేల్ మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, పొన్నాల కుమార్,యాదగిరి, మై సయ్య, తదితరులున్నారు.

రాఘవపూర్‌లో ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులు మంద నితిన్, కార్యదర్శి గ్యార వంశీ , ఉపాధ్యక్షులు గ్యార రాకేష్, సహాయ కార్యదర్శులు భరత్, అజయ్ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కొండం సంజీవ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అంటే నిరంతరం విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సంఘమని అన్నారు. హాస్టల్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం సాధ్యమైనంతవరకు పోరాడే సంఘమని తెలియజేశారు. గతంలో కూడా హాస్టల్లో ఉన్న సమస్యల కోసం సైకిల్ యాత్ర అలాగే ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. అందరూ కలిసికట్టుగా ఉండి ఉండి ఎప్పటికప్పుడు ప్రజా మరియు విద్యారంగ సమస్యలపై పోరాడాలని సూచించారు.

నేరాల నిర్మూలనకై కమ్యూనిటీ కనెక్ట్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

జిల్లా ఎస్పి పి.రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం అల్లాదుర్గం సర్కిల్ పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట గ్రామంలో సి.ఐ. జార్జ్ ఆధ్వర్యంలో నేరాల నిర్మలనకై, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పెద్దశెంకరంపేట్, రేగోడ్, టేక్మాల్, అల్లదుర్గగ్గ ఎస్ఐలతో పాటు 40 మంది పోలీసు అధికారులతో ఆకస్మికంగా కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో తనిఖీలు నిర్వహించి సుమారు 250 ఇళ్లను సోదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజిరెడ్డి మండల కోప్షన్ మెంబర్ యదుల్ నాయకులు శేషిందార్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని 20వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో రూ 20 లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు వాల సుప్రజ నవీన్ రావు కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్ సుంకే రాజమల్లయ్య మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , ఐలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్ , బొల్లి శ్రీనివాస్, సాయి ప్రణీత్ గునుగుల మాధవరెడ్డి, ఎల్లయ్య,పిల్లి అరవింద్, పైసా శ్రీకాంత్, టీఆర్ఎస్ యూత్ నాయకులు ఠాకూర్ రాజ సింఘ్, కేశవేని రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

నవ తెలంగాణ రాయపోల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. వీరి నిరసనకు మంగళవారం రాయపోల్ ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రభుత్వం ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేయడంలో కృషి చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం 2019 ఏప్రిల్ 11న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియమకాలు చేపట్టడం జరిగిందని, అప్పుడు మూడు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని మాత్రమే నిర్ణయించారని మళ్లీ ఆ ప్రొబేషన్ కాలాన్ని సంవత్సరం పొడిగించినప్పటికీ 2023 ఏప్రిల్ 11 తో నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తయింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా శ్రమను గుర్తించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలన్నారు. ఓపిఎస్ లను జెపిఎస్ లగా మార్చాలన్నారు. గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించలేదని వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీమాన్,రాజేష్, జావేద్,నాగరాజు, విజయ్, నితీష్,గణేష్,ప్రసాద్, మాశం ఆలీ, భాగ్యలక్ష్మి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.